
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం | 11 | జూలై | 2025 | పేజీలు : 19


## శాకంబరిగా భద్రకాళి



కన్నుల పండువగా భద్రకాళి అమ్మ వారి దర్శనం

10 వేల కిలోల కూరగాయలు, పండ్లు, ఆకు కూరలతో అలంకరణ

పులకించిన భక్త జనం... ఆలయానికి పోటెత్తిన భక్త జనం

ముగిసిన శాకంబరి నవరాత్ర మహోత్సవాలు

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 10, మేజర్ న్యూస్:** భక్తుల పాలిట ఇలవేల్పు శ్రీ భద్రకాళి అమ్మ వారు శాకంబరిగా భక్తులకు దర్శనం ఇచ్చారు.గురువారం పౌర్ణమి రోజును పురస్కరించుకొని అమ్మ వారిని శాకంబరిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాకంబరి మిగతా 2లో..




## స్థానిక పోరుకు సై

- బరిలో నిలిచేందుకు ఆశావహుల ఎదురుచూపులు
- సగానికి పైగా పాత అభ్యర్థులు సై
- అధికార పార్టీలో పెరుగుతున్న పోటీ
- ఎవరికి వారే అన్నరీతిలో నాయకులు
- కేసీఆర్ ఎంట్రీతో బీఆర్ఎస్‌లో నూతన జోష్
- సోషల్ మీడియాలో పెరిగిన హవా
- గ్రామ ఆధిపత్యం కోసం అధికార, ప్రతిపక్షాల వ్యూహాలు

**మరిపెడ,జూలై 10,మేజర్ న్యూస్ (సూర్య):** రాష్ట్ర పాలనలో గ్రామపంచాయతీలు కీలక పాత్ర పోషిస్తాయి. గ్రామీణ స్థాయిలో ప్రజలతో మమేకమైతేనే ప్రభుత్వంలో ఉన్న పార్టీకి మరింత బలం చేకూరుతుంది. ప్రజలకు సమయానికి సంక్షేమం, అభివృద్ధి పథకాలు అందించటంతో పాటుగా మిగతా 2లో..

## భద్రకాళి అమ్మావారిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ



2 లో

## ప్రాణహిత నది ఉద్ధృతితో నీట మునిగిన సరస్వతీ ఘాట్

కాళేశ్వరం జూలై 10 మేజర్ న్యూస్ సూర్య: మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రాణహిత నది ప్రవాహం అంతకంతకూ పెరుగుతుంది . గోదావరి ఉపనది అయిన ప్రాణహిత నది వరద ఉదృతితో కాళేశ్వరం సరస్వతీ ఘాట్ ప్రస్తుతం నీట మునిగింది. శుక్రవారం వరద ఉదృతి మరింత పెరిగే అవకాశం ఉంది. కాళేశ్వరం వచ్చే పర్యాటకులు భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.







## శాకంబరిగా భద్రకాళి



మొదటి పేజీ తరువాయి..

అలంకరణలో ఉన్న అమ్మ వారిని భక్తులు దర్శించుకొని పులకించిపోయారు. భద్రకాళి శరణం ... శాకంబరి శరణం మమ అనే నామ స్మరణతో దేవాలయం మారుమ్రోగింది. వేలాది మంది భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నారు. సుమారు 10 వేల కిలోల కూరగాయాలు, పండ్లు సేకరించి దండలుగా చేసి అమ్మ వారిని స్వరాంగ సుందరంగా అలంకరించారు. ఉదయం 3 గంటల కు ప్రారంభమైన అమ్మ వారి శాకంబరి అలంకరణ 9.30 వరకు సాగింది. 10 గంటలకు పూజానంతరం భక్తులకు దర్శనానికి అనుమతించారు. ఉమా, గౌరి, సతీ, చండి , కాళికా, పార్వతి అనే పేర్లతో కూడా దేవి ప్రసిద్ది పొందినదని, ఈ శాకంబరి దేవిని భక్తితో ధాన్యం చేయు వారు , నమస్కరించువారు, జపించు వారు , పూజించువారు తరిగి పోని అన్న, పానామృత ఫలములను అతి శ్రీఘ్రముగా పొందుతారని మూర్తి రహస్యంలో తెలిపినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. శాస్త్రలలో ఈ శాకంబరి మ మాత్యం వివరించబడి ఉండటం వల్ల ఈ శాకంబరి ఆరాధన బహుళ జనాదరణ పొందినట్లు ఆలయ అర్చకులు పేర్కొన్నారు.

## భద్రకాళి అమ్మావారిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ



హనుమకొండ, జూలై 10, మేజర్ న్యూస్ సూర్య: శ్రీ భద్రకాళీ శాకాంబరి నవరాత్ర మహోత్సవాల సందర్భంగా గురువారం అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శ్రీ భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మంత్రి కొండా సురేఖ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కొండా సురేఖ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని పూజించిన మంత్రి కొండా సురేఖ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో మరింత ముందుకు పోవాలని మంత్రి కొండా సురేఖ ప్రార్థించారు.

# స్థానిక పోరుకు సై

మరిపెడ,జూలై 10,మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్ర పాలనలో గ్రామపంచాయతీలు కీలక పాత్ర పోషిస్తాయి. గ్రామీణ స్థాయిలో ప్రజలతో మమేకమైతేనే ప్రభుత్వంలో ఉన్న పార్టీకి మరింత బలం చేకూరుతుంది.ప్రజలకు సమయానికి సంక్షేమం, అభివృద్ధి పథకాలు అందించటంతో పాటుగా ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి శరవేగంగా తీసుకెళ్లొచ్చు.అంతే కాకుండా ఎమ్మెల్యేలకు నియోజకవర్గంలో పాలన సజావుగా సాగాలి అంటే లోకల్ బాడీస్,సర్పంచుల ఎన్నికలు అత్యంత అవసరం.అదే విధంగా ప్రతిపక్షాలకు సైతం గ్రామీణ స్థాయిలో పటుత్వం పెంచుకుని పార్టీని మరింత బలోపేతం చేసుకునేందుకు సర్పంచు,లోకల్ బాడీ ఎన్నికలు అత్యంత అవసరం. కానీ తెలంగాణ జీపీల్లో గత 13నెలలుగా ప్రత్యేక అధికారుల పాలనలోనే కొనసాగుతుంది. దీంతో ఇటు ప్రభుత్వంపై ప్రజల్లో అనాసక్తి పెరుగుతుండగా,అటు ప్రతిపక్షం ఇది అనువుగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తోంది.ఈ నేపథ్యంలో ప్రజల మనోభావాల అనుగుణంగా ప్రభుత్వం కూడా పావులు కదుపుతోంది. ఆలస్యమైనా గ్రామాలపై పూర్తి పట్టు సాధించేందుకు, ప్రజలకు మరింత చేరువైయ్యేందుకు ఒక్కొక్కటిగా సంక్షేమాలు అందిస్తూ గ్రామాల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటు ముందుకుసాగుతుంది. ప్రతిపక్షానికి అవకాశం దక్కకుండా ప్రభుత్వానికి సరైన సమయంలో నిర్వహించేందకు ప్రణాళికరు రూపొందిస్తోంది. అంతే దీటుగా బీఆర్ఎస్ కూడా పావులు కదుపుతూ సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని ఎండగడుతూ గ్రామాల్లో పాగా వేసేందుకు పావులు కదుపుతోంది.

### నెలల తరబడిగా ఆశావహుల ఎదురుచూపులు..

పదమూడు మాసాలుగా గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. పల్లె పోరులో తమ అదృష్టాన్ని పరీక్షించుకొనుటకు సన్నద్ధమౌతున్న ఆశావాహులకు పరీక్ష పెడుతుంది.ప్రధాన పార్టీలు బలా బలాలు నిరూపణకు ఎదురుచూపులు తప్పడం లేదు.బీసీ కులగణన లెక్కల అనంతరం రిజర్వేషన్లు ఖరారు చేసి స్థానిక సమరానికి ప్రభుత్వం సై అంటుందని ఎదురు చూసిన ఆశావహులకు ఎదురుచూపులు తప్పటంలేదు. ఎప్పుడెప్పుడా అని గ్రామాల్లో మాజీలు, తాజాలు అన్ని అస్త్రాలు సరి చేసుకుంటుంటే ప్రభుత్వం నెలలు పాటు పొడగిస్తుంటంతో అందరిలో నిరాసక్తతే కనబడుతోంది. ఈ ఆగస్టు, సెప్టెంబర్ నెలలో అయినా లోకల్ బాడీస్ తో పాటుగా పంచాయతీ ఎన్నికలు కూడా నిర్వహిస్తారని ఆశగా ఎదురుచూస్తున్నారు.

### ఆర్థిక వనరుల కోసం..

గ్రామాల్లో అన్నీ అనుకున్నట్లుగానే రిజర్వేషన్ కలిసి వస్తే పోటీలో నిలబడేందుకు అవసరమైన ఆర్థిక వనరులను ఆశావహులు సమకూర్చుకుంటున్నారు. ఒక్కో ఓటరుకు ఎంత ఇవ్వడమనేది ప్రధానం కాకుండా గెలుపే లక్ష్యంగా ముందుకు సాగేందుకు అవసరమైన వ్యూహ ప్రతివ్యూహాలను రచిస్తున్నారు.అయితే గతంలో సర్పంచ్గా పోటీ చేసే ఒక్కో అభ్యర్థి సుమారు రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షలు.. కొన్ని జీపీలు 50 లక్షలు వరకు ఖర్చు పెట్టి గెలుపొందారు. ఈసారి మాత్రం ఆ పరిస్థితులు అంతంతమాత్రంగానే కనిపిస్తున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు జరిగి దాదాపు రెండు సంవత్సరాలుగా వస్తున్న బిల్లుల పెండింగ్, రాష్ట్ర ఆర్థిక ఖజానా లోటు ఈసారి స్థానిక ఎన్నికలపై ప్రభావం చూపుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా



వేస్తున్నారు.

### జోష్ తో బీఆర్ఎస్..

ప్రభుత్వంలో గ్రామ సర్పంచులుగా బీఆర్ఎస్ పార్టీ సంబంధికులు అత్యధిక శాతం విజయం సాధించారు. గ్రామాలను అభివృద్ధి పదంలో పరుగులు పెట్టించాలని తలంచారు. ఇటీవల కేసీఆర్ యాక్టివ్ పాలిటిక్స్ లోకి రావటంతో బీఆర్ఎస్ లో నూతన జోష్ నెలకొంది. గ్రామీణ స్థాయిలో బీఆర్ఎస్ బలమైన క్యాడర్ ను కలిగి ఉండటం, సోషల్ మీడియాలో గ్రామీణ స్థాయిలో అత్యధికంగా వారియర్స్ కలిగి ఉండటం బీఆర్ఎస్ కు కలిసొచ్చే అంశం. అయితే గతంలో వారి ఆగడాలు, వారి ఆధిపత్యంతో విసిగిపోయిన ప్రజలు గత అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల్లో ఏక పక్షంగా హస్తం పార్టీకి మొగ్గు చూపారు. అయితే ప్రస్తుతం ఆ తీవ్రత తగ్గిందని, జీపీల్లో తప్పకుండా బీఆర్ఎస్ ప్రభావం చూపుతుందని ఆ పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### కాంగ్రెస్ లో కోలాహలం.. ఆశావాహుల లిస్టు రెట్టింపు..

గత దశాబ్ద కాలం పాటు అప్పటి బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఇబ్బందులకు ఎదురొడి నిలిచిన గ్రామీణ కాంగ్రెస్ నాయకులు, పోటీ చేసి ఓటమిపాలైన లీడర్లు నేడు బరిలో నిలుచుటకు ఆసక్తి చూపుతున్నారు. అంతే కాకుండా పార్టీ అధికారంలోకి వచ్చాకా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చిన కార్యకర్తలు, నాయకులు నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో బరిలో నిలిచేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. అయితే స్థానిక పోరులో నాయకుల తీరు అధికార పార్టీకి తలనొప్పిగా మారేలా కనిపిస్తోంది. పార్టీ అధిష్టానం నామినేటెడ్ పోస్టుల భర్తీలో ఆలస్యం చేయటం, లోకల్ గా ఉన్న క్యాడర్ ప్రభుత్వ పాలసీలను ప్రజల్లోకి తీసుకెళ్లటంలో అలసత్వం చూపుతుండటంతో స్థానిక పోరుకు తిప్పలు తప్పేలా లేవు. ఇప్పటికైనా ముఖ్యమైన నాయకులు, కార్యకర్తలు పాత కొత్త అంతా కలిసి పార్టీని బలోపేతం చేస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమాల ద్వారా అందుతున్న మేలును వివరిస్తే జీపీలను పూర్తిగా హస్తగతం చేసుకోవచ్చు. మొత్తానికి గ్రామీణ పట్టుకోసం అన్ని పార్టీలు పూర్తి కసరత్తులు చేస్తున్నాయి. కానీ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో.. ఎప్పుడు సమరానికి సై అంటుందో అన్నది వేచి చూడాల్సిందే.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### ములుగు జిల్లా నూతన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి

తాడ్వాయి జూలై 10మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని కామారం పీటి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంత్రి సీతక్క పుట్టినరోజు సందర్భంగా గురువారం విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు ,పెన్సిల్లు పంపిణి చేశారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఉన్నతమైన ఉద్యోగాలలో స్థిరపడాలని ఆమె కోనియాడారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు కొర్నిబేల్లి సావిత్రి, మాజీ ఎంపీటీసీ కవిత, ఉపాధ్యాయులు సతీష్,నరేంద్ర కుమార్, పాల్గొన్నారు.



# శాఖాంబరి అలంకరణలో శ్రీశుభానంద దేవి, శ్రీ సరస్వతి దేవి

### గురు పౌర్ణమి సందర్భంగా దత్తాత్రేయునికి ప్రత్యేక పూజలు



కాళేశ్వరం జులై 10 మేజర్ న్యూస్ సూర్య: శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం యొక్క అనుబంధ ఆలయములైన శ్రీ శుభానంద దేవి, శ్రీ సరస్వతి అమ్మవార్లకు లోక కళ్యాణార్థమై ఆషాడ మాసం, పౌర్ణమి రోజున గురువారం ఉదయం శాఖాంబరి అలంకరణ నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో గురు పౌర్ణమి సందర్భంగా ఉదయం 10 గంటల నుండి ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ, ఆధ్వర్యంలో అర్చకులు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. పూజల అనంతరం భక్తులందరికీ అర్చక స్వాములు వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ .మహేష్, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, సిబ్బంది, మాజీ సర్పంచులు, మాజీ ధర్మకర్తలు, గ్రామస్తులు ,భక్తులు శ్రీ వల్లి సేవా సమితి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







## వెంకటాపురం మండలం ప్రధాన రహదారిపై దిగబడ్డ లారీలు

### ట్రాఫిక్ జామ్

వెంకటాపురంనూగూరు జులై 10 సూర్య మేజర్ న్యూస్ : వెంకటాపురం మండలం యాకన్నగూడెం బ్రిడ్జి వద్ద ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. ఇసుక లోడుతో వెళ్తున్న 2 లారీలు వర్షం కారణంగా బుడదగా మారిన ప్రధాన రహదారిపై దిగబడ్డాయి. దీంతో వెంకటాపురం, చర్ల, భద్రాచలం వెళ్లే ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు నిలిచిపోయాయి. ప్రతి సంవత్సరం వర్షాకాలం ఈ రోడ్డుపై నిత్యం లారీల కారణంగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వనం నుండి జనంలోకి కోతులు



జెడిమల్లంపల్లి, జులై 10 ( మేజర్ న్యూస్ సూర్య విలేఖరి ) మల్లంపల్లి గ్రామంలో రోజు రోజుకి అధికమవుతున్న కోతుల సమస్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న కోతులు స్పందించని అధికారులు ఏ ఇంటి మీద చూసిన ఏ వాడ మీద చూసిన కోతుల గుంపు అధికంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. వనంలో ఉండాల్సిన కోతులు జనంలోకి వచ్చి ప్రజల మీద దాడులు చిన్నపిల్లల మీద దాడు వంటి చర్యలకు భయపడి మల్లంపల్లి ప్రజలు తమ ఇంటి ముందు ఉన్న చెట్లను నరికి వేయడం జరుగుతుంది.ఏళ్ల రోజులుగా పచ్చదనాన్ని నీడను అందిస్తున్న వృక్షాలను కోతులకు భయపడి నరికి వేయడం జరుగుతుంది. ఈ చర్య పర్యావరణానికి పెను ముప్పుగా మారుతుంది. అధికారులు వెంటనే స్పందించి మల్లంపల్లి ప్రజలను కోతుల బెడద నుండి కాపాడాలని. అదేవిధంగా అధికారులు ప్రజలు, సమన్వయంతో చెట్లను పరిరక్షించి. పర్యావరణాన్ని, భవిష్య తరాలను. కాపాడవలసిన బాధ్యత. అందరి మీద ఉంది,వృక్షో రక్షిత రక్షిత.

## బి.ఎస్.ఎన్.ఎల్ న్యాయవాది నర్సింహా రాములు పదవీకాలం పొడిగింపు



వరంగల్ లీగల్ 10 జూలై మేజర్ న్యూస్( సూర్య): వరంగల్ జిల్లా కోర్ట్ లో భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బి.ఎస్. ఎన్. ఎల్) సంస్థ కు ప్యానల్ న్యాయవాదిగా సేవలందిస్తున్న పోరండ్ల నర్సింహా రాములు నియామకం మరో ఏడాది పాటు పొడిగిస్తూ టెలి కాం సంస్థ బి.ఎస్.ఎన్.ఎల్ హైదరా బాద్ చీఫ్ జనరల్ మేనేజర్ లీగల్ డిపార్ట్మెంట్ ఉత్తర్వులు జారీ చేశారని న్యాయవాది నరసింహారాములు గురువారం తెలిపారు. హనుమకొండ హసన్పర్తి మండలానికి చెందిన నర్సింహా రాములు ఉమ్మడి వరంగల్ జిల్లా కోర్ట్ లలో సీనియర్ న్యాయవాదిగా పనిచేస్తున్నారు. ఆయన బి.ఎస్.ఎన్. ఎల్ సంస్థ అదనంగా కన్స్యూమర్ కమిషన్ కేసులను కూడా వాదించనున్నారు. ఆయన నియామకం పట్ల పలువురు సహచర న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

## సెయింట్ మేరీ పాఠశాల అనుమతినీ రద్దు చేయాలి

### విద్యార్థి సంఘాలుఆర్డీవోకు వినతి

### ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలి



తొర్రూర్ జులై 10 మేజర్ న్యూస్ (సూర్య) : మండల కేంద్రంలోని సెయింట్ మేరీ పాఠశాల ప్రభుత్వ నిబంధనల విరుద్ధంగా నడిపిస్తూ ఐఐటి మెడికల్ ఫౌండేషన్ పేరుతో అధిక ఫీజులను వసూలు చేస్తూ అర్హతలేని ఒరిస్సా కేరళ ఉపాధ్యాయులతో విద్యాబోధన చేపిస్తూ విద్యార్థుల నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తున్న పాఠశాల అనుమతిని రద్దు చేయాలని, యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని తొర్రూర్ ఆర్డిఓ కు వినతిపత్రం అందించారు సందర్భంగా విద్యార్థి నిరు ద్యోగ జేఏసీ రాష్ట్ర నాయకులు పంతం విజయేందర్, తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వెలిశాల శ్యామ్ గురువారం తొర్రూర్ ఆర్డీవో గణేష్ కు వినతి పత్రం అందించారు సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ఎంఈఓ దృష్టి కూడా తీసుకెళ్లినట్లు ఎంక్వాయిరీ చేశామని మాకు అందించలేదని తెలియజేశారు ఆర్డీవో స్పందించి, పాఠశాల విచారణ జరిపించి, పాఠశాల అనుమతి రద్దు చేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తేజ చరణ్, సంతోష్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు

## వికలాంగులకు 6వేలు పెన్షన్ ఇవ్వాలి

### ఆగస్టు 13న హైదరాబాద్ లో వికలాంగుల మహా గర్జన

### ఎం ఆర్ పి ఎస్ ములుగు జిల్లా ఇన్చార్జి చాతల్ల రమేష్ మాదిగ




ములుగు టౌన్, జులై 10, (మేజర్ న్యూస్) : కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీల ప్రకారం వికలాంగులకు తక్షణమే 6 వేలు పెన్షన్ పెంచి ఇవ్వాలని ఎం ఆర్ పి ఎస్ ములుగు జిల్లా ఇన్చార్జి లు చాత ల్ల రమేష్ మాదిగ, తడు గుల విజయ్ మాదిగ డిమాండ్ చేశారు. వి హెచ్ పి ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు బానో త్ భద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని హైద్రాబాద్ లో ఆగస్టు 13న వికలాంగుల మహా గర్జన నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ మహా గర్జనకు పెద్ద సంఖ్యలో వికలాంగులను , వితంతువు ల ను, ఒంటరి మహిళలను తరలించడం కోసం కమిటీలు వేసి సంఘటితం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షులు మడి పెల్లి శ్యామ్ బాబు మాదిగ పాల్గొని మాట్లాడు తూ వికలాంగుల పక్షాన ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి, విహెచ్ పి ఎస్ అనుబంధ సంఘాలతో కలిసి పోరాడి హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ వాజేడు మండల ఇన్చార్జి పుల్లూరి కర్నాకర్ మాదిగ, విహెచ్ పి ఎస్ నుండి కడా రి సాంబయ్య, కన్నాయి గూడెం మండల ఇన్చార్జి నెమలి నర్సయ్య, మరాఠీ రవీందర్, కాడ పాక శ్యాం, కాకి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులకు సామాజిక భద్రత

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ సూర్య ప్రతినిధి, జూలై 10, మేజర్ న్యూస్ సూర్య: అర్హులైన వారందరికీ పెన్షన్లు అందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు . గురువారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో అన్ని మండలాల ఎంపీడీవోలకు, పంచాయతీ కార్యదర్శులకు, మున్సిపల్ కమిషనర్ కు, బిల్ కలెక్టర్ లకి, పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బందికి, టెక్నికల్ స్టాఫ్ కు, ఎన్ ఎఫ్ బి ఎస్ సిబ్బందికి చేయూత పింఛన్ల పైన అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ హాజరై మాట్లాడుతూ నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్స్ స్కీం నందు జనగామ జిల్లాను ముందంజలో నిలబెట్టాలన్నారు. అర్హులైన పింఛన్ దారుల వివరాలను పోర్టలో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులు వితంతువులు, నేత కల్లుగీత, బీడీ కార్మికులకు, ఒంటరి మహిళల అవసరాలు తీర్చేందుకు చేయూత పెన్షన్ల రూపంలో ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సెర్ప్ పెన్షన్ విభాగం డైరెక్టర్ గోపాల్ రావు పెన్షన్ల వివిధ రకాలైన అర్హత అలాగే సాంకేతిక సమస్యలు ఉండే ఇన్స్టాంట్ స్పౌజ్, డార్మెంట్ అకౌంట్స్, శాశ్వత వలస తదితర అంశాల పైన జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులు చేయవలసిన పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని,డి ఆర్ డి ఏ పీడీ వసంత, అదనపు డిఆర్డిఏ నూరుద్దీన్, డిపిఎం తదితరులు పాల్గొన్నారు.



# కాజీపేట ఆర్ఓబి పనులను త్వరగా పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### నిర్మాణ పనులను పరిశీలించి

### వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 10, మేజర్ న్యూస్ సూర్య: కాజీపేట ఆర్ఓబి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. గురువారం కాజీపేట ఫాతిమా నగర్ సమీపంలో కొనసాగుతున్న ఆర్ఓబి నిర్మాణ పనుల పురోగతిని అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటి వరకు పూర్తయిన ఆర్ఓబి నిర్మాణ పనులను, ఇంకా పూర్తి చేయాల్సిన పనులను గురించి ఆర్ అండ్ బి శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 72 మీటర్ల బోస్ట్రింగ్ గడ్డర్స్ ఒకవైపు పూర్తయిందని, మరొకవైపు పనులు పురోగతిలో ఉన్నాయని ఈఈ సురేష్ బాబు కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఆర్ఓబి పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. ఆర్ఓబి నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.



కలెక్టర్ వెంట హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కాజీపేట తహసీల్దార్ భావు సింగ్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.





# బొజ్యానాయక్ తండాను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

### ప్రభుత్వ ఎంపీపీ పాఠశాలను పునః ప్రారంభించిన కలెక్టర్

నర్సంపేట, జూలై 10, మేజర్ న్యూస్ సూర్య: భోజ్యానాయక్ తండ ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.గురువారం నర్సంపేట మండలంలోని బోజ్య నాయక్ తండాలో గతంలో కొన్ని కారణాలవల్ల మూసి వేయబడినప్రభుత్వ మండల పరిషత్ పాఠశాలను కలెక్టర్ పునః ప్రారంభించారు. భోజన నాయక్ తండాలో పాఠశాల పునః ప్రారంభానికి కృషి చేసిన బొజ్య నాయక్ తండా వారియర్స్



యువకులు, తండా వాసులకుపాఠశాలలో స్వచ్ఛందంగా తరగతులు నిర్వహిస్తున్న యువకులకు కలెక్టర్ అభినందించారు .బోజ్యానాయక్ తండలో నూతన ప్రభుత్వ పాఠశాల గదుల నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు కేటాయించగా గురువారం జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో



విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి, మెరుగైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. విద్యార్థులకు లక్ష్యంతో చదివి భవిష్యత్తులో రాణించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండాలని ఉద్దేశంతో పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నదని, నూతన భవనం నిర్మాణం కోసం చర్యలు తీసుంటామని కలెక్టర్ తెలిపారు. విద్య అనేది ప్రతి పిల్లవాడికి చేరాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, గ్రామాల అభివృద్ధికి



బడి వెలుగు మార్గమని అన్నారు. గంగాదేవి పల్లి, మరియాపురం గ్రామాలతో పోటీపడి బొజ్జ నాయక్ తండాను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని, అందుకు కావలసిన ప్రణాళికలు రచించినచో ప్రభుత్వం పరంగా సహకారం అంది స్తామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించి వారికి గణిత శాస్త్రం, ఆంగ్లంలో పలు ప్రశ్నలు వేసి జవాబు రాబట్టారు. విద్యార్థులు ఇష్ట పూర్వకంగా చదివి భావి భారత పౌరులుగా కావాలని ఆకాంక్షించారు. అంతకు ముందు కలెక్టర్ విద్యార్థులతో కలసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, పలకలు, పెన్నులు, నోట్ బుక్స్, పెన్సిల్స్ లు దాత నర్సింహరెడ్డితో కలసి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఎంఈఓ సారయ్య, తహసిల్దార్ రవిచంద్ర రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, వారియర్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు కృషి చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, జూలై 10, మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల, రేషన్ కార్డుల వేరిఫికేషన్, భూ భారతి దరఖాస్తుల పరిష్కరణ, వన మహోత్సవంలో నాటే మొక్కల ప్రగతి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లావ్యాప్తంగా 8750 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 4806 గ్రౌండింగ్ అయి వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని , మిగిలిన ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వారంలోగా నిర్మాణ పనుల గ్రౌండింగ్ చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో ప్రోత్సహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజరులో ప్రధానమంత్రి అవాస యోజన గ్రామీన్ (పీఎంఏవైజి) పథకం క్రింద గ్రామీణ ప్రాంతాల్లో మంజూరైన ఇండ్ల వివరాలు పంచాయతీ సెక్రెటరీ లు సర్వే చేసి వెంటనే పీఎంఏవైజి ఆప్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణపు పనులు పూర్తి చేయడంలో జిల్లానుముందు వరుసలో ఉంచాలని కోరారు. ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు కూడా అందిస్తామని లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు. లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను కోరారు. ఒక్కో మునిసిపల్, మండలాల వారీగా కేటాయించిన లక్ష్యం, లబ్ధిదారుల నిర్ధారణ, మంజూరీలు తెలిపిన వాటిలో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. లబ్ధిదారుల ఎంపిక, గ్రౌండింగ్ విషయంలో వెనుకంజలో ఉన్న మండలాలను గుర్తించి, లక్ష్య సాధన కోసం అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను నేరుగా కలిసి, వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని, ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను నిశిత పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలకు నిధుల సమస్య ఎంత మాత్రం లేదని, నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులకు ఆయా దశలను బట్టి వెంటవెంటనే వారి ఖాతాలలో నిధులు జమ చేయడం జరుగుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముగ్గు పోసి,ఇల్లు పునాది తీసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు.ప్రజాపాలన దరఖాస్తుల రేషన్ కార్డుల జారీ వేరిఫికేషన్ పై మునిసిపల్, మండలాల వారిగా. కలెక్టర్ సమీక్షిస్తూ జిల్లావ్యాప్తంగా 58,841 దరకాస్తులలో 41,836 దరకాస్తులు వేరిఫికేషన్ పూర్తయిందని, ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ నెల 13 నాటికి వేరిఫికేషన్ వంద శాతం పూర్తి కావాలని ఆదేశించారు. మీ సేవలో రేషన్ కార్డుల కొరకు జిల్లాలో 17866 దరకాస్తులు రాగా 7331 మంజూరు చేయడం జరిగిందని, మిగిలినవి వెంటనే వేరిఫికేషన్ చేయాలని సూచించారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 31 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని సాధించుటకు ప్రణాళిక ప్రకారం అనువైన ప్రదేశాన్ని గుర్తించాలన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రణాళిక లను సిద్ధం చేసుకొని మన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో సెంట్రల్ మీడియన్ లలో పెద్దఎత్తున ప్లాంటేషన్ కు చర్యలు తీసుకోవాలని సూచించారు.భూ భారతి లో జిల్లావ్యాప్తంగా50 850 వేల దరకాస్తులు రాగా అందులో 10 వేల 7 దరకాస్తులు మాత్రమే ఆర్ ఓ ఎఫ్ ఆర్ ప్రకారం చేయడం జరుగుతున్నదని, మిగిలిన దరకాస్తులలో 47843 సాడబైనమా, ఇతర సమస్యలకు సంబంధించినవి ఉన్నాయని అన్నారు.ఆర్ ఓ ఆర్ పరిధిలో ఉన్న పదివేల దరఖాస్తులను ఆగస్టులో 15లోగా వేరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా తదితర వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు ఫాగింగ్ , పెద్ద ఎత్తున ఆయిల్ బాల్స్ అందుబాటులో ఉంచుకొని ఎక్కడైతే నీరు నిల్వ ఉండి దోమలు వ్యాప్తిస్తాయో అక్కడ ఆయిల్ బాల్స్ ఉపయోగించాలన్నారు. గ్రామాలలో ప్రతి ఫ్రై డే ను డ్రై డే గా తూచా తప్పకుండా పాటించాలన్నారు. సమీక్ష సమావేశంలో జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, గృహ నిర్మాణ శాఖ పిడి గణపతి, డిపిఓ కల్పన, రెవిన్యూ డివిజనల్ అధికారులు సత్యపాల్ రెడ్డి, రమాదేవి, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, బల్దియా ఉప కమిషనర్, తహశీల్దార్లు, ఎంపిడిఓ లు,ఎంపిఓ లు సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యాసన సామర్థ్యాలలో జిల్లా భేష్

### దేశ వ్యాప్తంగా 50 ఉత్తమ జిల్లా లో జనగామ కు చోటు

### ఫరఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్ లో జిల్లా విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ సూర్య ప్రతినిధి, జూలై 10, మేజర్ న్యూస్ సూర్య : దేశవ్యాప్తంగా గత డిసెంబర్ లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల 3,6,9 తరగతి విద్యార్థులకు ఫరఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్‌లో తెలంగాణ రాష్ట్రం నుండి జనగామ జిల్లా దేశవ్యాప్తంగా మొదటి 50 ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాలలో జనగామ జిల్లా స్థానం సంపాదించిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.ఎన్ ఏ ఎస్ పరీక్ష కోసం జిల్లా లో అమలు పరిచిన ప్రత్యేక కార్యాచరణ గురించి కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు మాసం నుండే ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అమలు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర విద్య శాఖ సహకారంతో వారు నిర్ణయించిన కార్యక్రమాలకు తోడు జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. జిల్లాలో 3, 6 ,9 తరగతులు బోధించే ఉపాధ్యాయులతో జిల్లా స్థాయి రిసోర్సు గ్రూపును ఏర్పాటు చేసుకుందామని పేర్కొన్నారు. ఈ రిసోర్స్ గ్రూపు వారి సబ్జెక్టులలో ప్రశ్నల నిధి తయారుచేసి అన్ని పాఠశాలలకు అందజేసి,ఆయా పాఠశాలలోని మూడు , ఆరు , తొమ్మిది తరగతుల విద్యార్థులచే అభ్యాసం చేయించినట్లు తెలిపారు. ప్రతి నెల ఎన్ఏఎస్ ప్రిపరేషన్ పై ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి రెగ్యులర్ గా ఫాలోప్ చేయడం జరిగిందన్నారు. ప్రతి నెల ఎమ్ఈఓ ల ఆధ్వర్యంలో మండల స్థాయి, కాంప్లెక్స్ స్థాయిలో కూడ సమీక్షలు నిర్వహించామని, ప్రతి నెల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల్లో ఎన్ ఏ ఎస్ ప్రశ్నల పత్రాలపై, ప్రశ్నల సరళి మీద ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.అలాగే డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ల ద్వారా రూపొందిన ప్రశ్న పత్రాలతో జిల్లా వ్యాప్తంగా మాదిరి పరీక్షలను నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర అధికారులు నిర్దేశించిన నమూనా పరీక్షలు కాకుండా జనగామ జిల్లాలో ప్రత్యేకంగా మోడల్ టెస్టులను నిర్వహించి చివరగా గ్రాండ్ మోడల్ టెస్ట్ కూడా నిర్వహించి విద్యార్థుల సన్నద్ధతను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు





# ముఖ్య అర్చకులుగా ఆరుట్ల రామాచారి



కాళేశ్వరం జులై 10 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం అనుబంధం ఆలయమైన రామాలయంలో అర్చకులుగా విధులు నిర్వహిస్తున్న ఆరుట్ల రామాచారికి దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హైదరాబాద్ వారి ఉత్తర్వుల ప్రకారం అర్చకులు ఆరుట్ల రామాచారికి ముఖ్య అర్చకులుగా పదోన్నతి కల్పించబడినది. పదోన్నతి పత్రాన్ని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ మహేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్ గౌడ్,ఆలయ ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ పాల్గొన్నారు.



# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

## కొండాగిరి సాయినాథ్ ను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి

గీసుగొండ జులై 10 మేజర్ న్యూస్ (సూర్య): గురుపౌర్ణమి వేడుకలు గురువారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు.కోటగండి వద్దనున్న కొండాగిరి సాయినాథ్ ఆలయం,కోట మైసమ్మ తల్లి ఆలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పూజలు చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ తాను ఎప్పుడూ స్వామివారి సేవలో ఉంటానని,వంచనగిరిలో వేణుగోపాల స్వామి,శివాలయం ఆలయాలను నిర్మించనున్నట్లు తెలిపారు.వంచనగిరిలో జూలై 20న కోట మైసమ్మ బోనాలు భారీ ఎత్తున నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.కాగా గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబా ఆలయంలో అర్చకులు ఉదయం వివిధ రకాల అభిషేకాలు చేసి,బాబాను ప్రత్యేకంగా అలంకరించారు. అర్చనలు ,హోమాలు నిర్వహించారు.భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి కొండాగిరి సాయినాథ్ ను,కోట మైసమ్మ తల్లిని దర్శించుకున్నారు.ఆలయంలో తీర్థ ప్రసాద వినియోగం,అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజు,రడం భరత్,బొల్లం శివ,కొండా వెంకన్న,రాజు,తదితరులు పాల్గొన్నారు.



# యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు



స్టేషన్ ఘనపూర్, జులై 10,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ సీఐ వేణు ఆదేశాల మేరకు ఈ కమ్యూనిటి పోలీసింగ్ లో బాగంగా ఏఎస్ ఐ రాజమౌళి ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి గ్రామంలోగురువారం యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వర్షాకాలం వచ్చింది కాబట్టి ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని కరెంటు స్తంభాల వద్ద నిలబడడం వలన గాలి దుమారం వచ్చే సందర్భంగా కరెంటు తీగలు తెగి కిందపడి ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, అదేవిధంగా గంజాయి, గుడుంబా తయారు చేసే వారి గురించి, పేకాట ఆడే వారి గురించి తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లైసెన్సు ,ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని,మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మారుతి, మల్లేష్, సతీష్,నితిన్,యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# పారిశుధ్య సిబ్బంది పనితీరు పర్యవేక్షణ బాధ్యత జవాన్ల దే

## బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

## 4,5,6 డివిజన్ లలో క్షేత్ర స్థాయి శానిటేషన్ తనిఖీలు



హనుమకొండ, జూలై 10, మేజర్ న్యూస్ సూర్య: క్షేత్ర స్థాయి లో పారిశుధ్య సిబ్బంది పనితీరు పర్యవేక్షణ బాధ్యత జవాన్ల దే అని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. నగర పరిధి లోని 4,5,6 డివిజన్ ల పరిధి లోని టైలర్ స్ట్రీట్ కుమార్ పల్లి మార్కెట్ రెడ్డిపురం పెగడపల్లి డబ్బాలు ప్రాంతాల్లో గురువారం కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి సానిటేషన్ నిర్వహి తీరును అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించిన కమిషనర్ హాజరు లో నమోదు చేసిన సిబ్బంది ఏరియా లో ఎక్కడ పని చేస్తున్నారో తనిఖీ చేశారు. ఏరియాలో ఎంత మంది జవాన్ లు విధులు నిర్వహిస్తున్నారు, జవాన్ లకు సిబ్బంది కి సమన్వయం ఉందా? లేదా? తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.జవాన్ లకు సిబ్బంది విధులను నిరంతరం పర్యవేక్షించాలని స్వచ్ఛ ఆటో లు, ట్రాక్టర్ లు ప్రతి రోజు ఎన్ని ట్రిప్పులు వేస్తున్నారో పరిశీలించాలని ఆయా ప్రాంతాల్లో డ్రైన్ లను ఎన్ని సార్లు శుభ్రం చేస్తున్నారో అవగాహన ఉండాలని, సిబ్బంది విధి నిర్వహణ విషయం లో తప్పుడు సమాచారం అందిస్తే సంబంధిత జవాన్ల ను సస్పెండ్ చేయడం జరుగుతుందన్నారు. శానిటేషన్ తదుపరి ట్రేడ్ కలెక్షన్ వసూలు చేసే బాధ్యత జవాన్ల దే నని జవాన్ల కు కేటాయించిన డివిజన్ లలో 100 శాతం గృహాల నుండి చెత్త సేకరణ చేయాలని తెలిపారు. తడి పొడి చెత్త ను వేరు చేసి సేకరించాలని, స్వచ్ఛ ఆటో లకు తడి పొడి చెత్త ను వేయడానికి వీలుగా వేరు వేరు కంపార్ట్ మెంట్ లు ఉండాలని జవాన్ల కు సూచించారు. కేటాయించిన ఏరియా లో ట్రేడ్ లైసెన్స్ లేకుండా దుకాణాలు నడిపితే సంబంధిత జవాన్ పెనాల్టీ చెల్లించాలని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ ,ఏ ఈ హరికుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ లు అనిల్, ప్రకాశ్, జవాన్ లు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

## అధిక సంఖ్యలోతరలివచ్చిన భక్త జనం

వెంకటాపురం,నూగూరు జులై 10 సూర్య మేజర్ న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య, వేద పండితుల పర్యవేక్షణలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కళ్యాణం భక్తులకు ఆనందాన్ని కలిగించింది. గురువారం ఉదయం జరిగిన కళ్యాణ క్రతువు సమయంలో జై శ్రీరామ్,'జై జై శ్రీరామ్' అనే నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం గిరిజన సాంప్రదాయాలతో, కొమ్ము నృత్యాలు, రేల డాన్సుల మధ్య స్వామివారి రథయాత్ర ఘనంగా నిర్వహించబడింది. . ఈ కార్యక్రమ ఏర్పాట్లను భద్రాచలం దేవస్థానం బుధవారం నుంచే వేగంగా చేపట్టింది. కళ్యాణ మండపాన్ని అందంగా అలంకరించి, అన్ని అనుబంధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వెంకటాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ అజయ్, ప్రధాన అర్చకులు నల్లంధిగల్ ఆనందాచార్యులు, మంచిరాజు సత్యనారాయణ పాల్గొన్నారు. భద్రాచలం దేవస్థానం తరఫున సూపరింటెండెంట్ కే. శ్రీనివాసరావు, అసిస్టెంట్లు ఏ. శ్రీనివాస్ రెడ్డి, ఆర్. శ్రీకాంత్, ఉప ప్రధాన అర్చకులు ఏ. రామానుజాచార్యులు, కే. విష్ణువర్ధనాచార్యులు, వేద పండితులు ఎం. రవికుమార్ శర్మ, ఎస్. వెంకటాచార్యులు, ఎస్. గోపాలా చార్యులు, రథసిబ్బంది, వంట స్వాములతో పాటు తదితరులు పాల్గొన్నారు.









# వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

### పర్యావరణ పరిరక్షణకు పచ్చదనం పెంపొందించాలి

### విద్యార్థినీలు అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

### కళాశాలలో మరమ్మత్తు లు వెంటనే చేపట్టాలి

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్



స్టేషన్ ఘనపూర్, జూలై 10,మేజర్ న్యూస్(సూర్య): పర్యావరణ రక్షణకు మొక్కలు నాటాలని విద్యార్థినిలు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్ అన్నారు. గురువారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ



గురుకుల పాఠశాల కళాశాల లో చేపట్టిన వన మహోత్సవం -2025 పురస్కరించుకొని విద్యార్థినులతో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ మొక్కలు నాటి స్ఫూర్తి కల్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలు నాటడం విద్యార్థులు అలవాటుగా మార్చుకోవాలని అన్నారు.జిల్లాలో వన మహోత్సవం కింద 30 లక్షల 50 వేలు మొక్కలు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలియజేశారు.రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలు నాటవలసిన ఆవశ్యకత ఉందన్నారు. వేప, గుల్ మోర్, సీతాఫలం, అల్లనేరేడు, చింత, కానుగ తదితర మొక్కలను ఎక్కువగా నాటాలన్నారు.ఈసందర్భంగా విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు.అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు.విద్యను ఇష్టపడి చదవాలని క్రమశిక్షణ అలవర్చుకొని ప్రణాళిక తో లక్ష్యం సాధించేందుకు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.పాఠ్య పుస్తకాల గదిని పరిశీలించి పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలను పంపిణీ రిజిస్టర్ ను పరిశీలించారు.భోజనశాలను సందర్శించి సదుపాయాలను పరిశీలించారు.అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటారు. కళాశాల మరమ్మత్తు పనులను అడిగి తెలుసుకుంటూ సత్వరమే చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీని సందర్శించి రిజిస్టర్ లను పరిశీలించి కార్యకలాపాలను అడిగి



తెలుసుకున్నారు. పారిశుద్ధ్య మెరుగుపరచాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పర్యవేక్షణ చేస్తూ సిబ్బందిని అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ అధికారి విక్రమ్ కుమార్, జిల్లా ఇంటర్ విద్య అధికారి జితేందర్ రెడ్డి ప్రిన్సిపల్ మాధవి లత మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ,ఎంపీవో నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



# డ్రైన్ ల నిర్మాణం తరువాత రోడ్లు వేయాలి



### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### 53 వ డివిజన్ లో క్షేత్ర స్థాయి లోచేపట్టనున్న

### అభివృద్ధి పనుల పరిశీలన

### భవన నిర్మాణ అనుమతుల జారీ కోసం పరిశీలన

వరంగల్ టౌన్, జూలై 10, మేజర్ న్యూస్ సూర్య: డ్రైన్ ల నిర్మాణం తరువాత రోడ్లు వేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. గురువారం నగర పరిధి లోని 53 వ డివిజన్ సరస్వతి నగర్, సమ్మయ్య నగర్ ప్రాంతాల్లో కమిషనర్ సైట్ ఇన్స్పెక్షన్ చేసి ఈ ప్రాంతం లో చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతం చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ వివిధ పనులు చేపట్టుకు ప్రపోజల్స్ వచ్చినపుడు గూగుల్ మ్యాప్ ద్వారా ముందస్తుగా ఒక స్పష్టత ఏర్పరచు కోవాలని అన్నారు. డ్రైన్ లు నీటి సరఫరా సంబంధిత పనులు పూర్తి చేసిన తర్వాతే సి సి రోడ్లు నిర్మించాలని తెలిపారు.

**భవన నిర్మాణ అనుమతుల జారీ కోసం పరిశీలన...**

శంభుని పేట, రెడ్డి పురం ,విద్యుత్ నగర్, గోపాల్ పూర్, చింతగట్టు బ్రిడ్జి



ప్రాంతం లో భవన నిర్మాణ అనుమతుల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకున్న నేపథ్యం లో వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడానికి కమిషనర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి నమోదు చేసిన కొలతలను పరిశీలించారు. అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని నిర్ధారణ జరిపి నమోదు చేసిన కొలతలు వాస్తవం గా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏసిపి రజిత ఏర్షాద్, ఈ ఈ రవికుమార్, డి ఈ రాజ్ కుమార్, ఏఈ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ ఘాతంతో లేగదూడ మృతి



కాళేశ్వరం జులై 10 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గురువారం రోజు తెల్లవారు జామున మేకల మహేష్ అనే వ్యక్తి కి చెందిన లేగదూడ కాళేశ్వరంలోని సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ ఘుతానికి గురై చనిపోవడం జరిగింది .మరణించిన లేగదూడ విలువ సుమారు 30 వేల వరకు ఉంటుందని తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ

## జిల్లా యూత్ అధ్యక్షుల జన్మదిన వేడుకలు

### హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర

### యువజన కార్యదర్శి ధనసరి సూర్య



ములుగు టౌన్ జులై 10, (మేజర్ న్యూస్ సూర్య): యూత్ కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఇస్సార్ ఖాన్ జన్మదిన వేడుకలు గురువారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ దనసరి సూర్య హాజరై శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ ఛైర్మన్ రవిచందర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రేగా కళ్యాణి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సుమన్ రెడ్డి, జిల్లా నాయకులు లచ్చుపటేల్, వంగా రవి, నాగరాజు, నేపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగులో తక్కువ పెట్టుబడితో అధిక లాభం

**పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం**

**జిల్లాలో 3500 ఎకరాల్లో సాగు లక్ష్యం**

**భారీ రాయితీతో డ్రిప్పు పరికరాల అందజేత**

**సబ్సిడీపై మొక్కలు పంపిణీ అంతర పంట సాగు కు రాయితీ**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ ను ప్రారంభించిన కలెక్టర్**





లింగాల ఘన్ పూర్ , జూలై 10, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణ పైన దృష్టి సారించి దేశంలోనే మన రాష్టం మొదటి స్థానం లో ఉండేలా రైతులను ప్రోత్సహిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ లో భాగంగా లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్ల గ్రామ రైతు చిట్ల జ్ఞానేందర్ రెడ్డి కి చెందిన 12.5 ఎకరాలలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ చేతుల మీదుగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూదేశానికే సరిపడా పామ్ ఆయిల్ ఉత్పత్తి చేసే సామర్థ్యం రైతులకు ఉందని గమనించి ఉద్యాన శాఖ ద్వారా మొక్కలతో పాటు పంట సాగుకు అవసర అయ్యే డ్రిప్ ఇరిగేషన్ సిస్టం ని రాయితీ పైన ప్రభుత్వం అందిస్తుందన్నారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటల వైపు రైతులను మళ్లించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తూ ఇందుకోసం అవసరమైన పెట్టుబడి సాయాన్ని రైతులకు అందజేస్తోందన్నారు . మొక్కల అందజేత నుంచి ఎరువులు, డ్రిప్పు పరికరాలు, అంతర పంటల సాగు తదితర వాటికి ప్రభుత్వం ప్రోత్సహకాలు ఇస్తోందని తెలిపారు.ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం, బీసీ రైతులకు 90 శాతం, ఇతర వర్గాల రైతులకు 80 శాతం చొప్పున రాయితీ సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని పేర్కొన్నారు. తక్కువ మంది కూలీల వినియోగం , తక్కువ నీటి వాడకం తో వేసే ఆయిల్ పామ్ పంట వల్ల ఎక్కువ రాబడి పొందవచ్చునని తెలిపారు. ఈ సంవత్సరం 3500 ఎకరాల లక్ష్యం కాగా ఇప్పటివరకు 783 ఎకరాలకు మంజూరు ఇచ్చి మొక్కలను అందచేస్తున్నామన్నారు. ఆయిల్ పామ్ పంట విక్రయించడానికి రైతులు ఇబ్బంది పడకుండా జనగామ జిల్లాల్లో నియోజక వర్గానికి ఒకటి చొప్పున జిల్లాకి 3 కలెక్షన్ సెంటర్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. 40ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలకు నర్సరీ ఏర్పాటు



చేస్తున్నామన్నారు. అలాగే నూతన ఆయిల్ ఫెడ్ భవనంకు స్థలం కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు.



## శాకాంబరీ అవతారంలో

# శ్రీ మహాలక్ష్మి అమ్మవారు

హన్మకొండ, జులై 10; మేజర్ న్యూస్ సూర్య: ఆషాఢ పౌర్ణమి సందర్భంగా శ్రీ మహాలక్ష్మి దేవాలయము లో గురువారం శాకాంబరీదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని వివిధ రకాల కూరగ ాయలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# యూనిట్లు ఏర్పాట్లు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జూలై10, మేజర్ న్యూస్ సూర్య: మంజూరైన లబ్ధిదారుల యూనిట్లు ఏర్పాట్లు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, తెలంగాణ ఐపాస్, జిల్లా ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రధానంగా వృత్తిదారులకు మద్దతుగా రూపొందించిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన అమలు, దాని క్రింద లబ్ధిదారులకు శిక్షణ, ఆర్థిక సహాయం, టూల్ కిట్ల పంపిణీ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. వృత్తిపరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తూ వారిని ఆర్థికంగా స్థిరపడేలా చేయడం ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 1922 దరఖాస్తులు రాగా 257 మంజూరు చేయడం జరిగిందని, అందులో 182 దరఖాస్తులను బ్యాంకు లకు పంపించగా 78 మందికి మొత్తం 76 లక్షల 50 వేల రూపాయలను లబ్ధిదారులకు మంజూరు చేసినట్లు తెలిపారు. మంజూరైన లబ్ధిదారులు యూనిట్ల ఏర్పాట్లు చేసేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. టీఎస్ఐపాస్ క్రింద పరిశ్రమలకు వేగవంతమైన అనుమతులు, పారిశ్రామిక మౌలిక



వసతుల అభివృద్ధి, జిల్లాలో కొత్త పరిశ్రమలు నెలకొల్పే అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉద్యోగావకాశాలు పెరగాలంటే పరిశ్రమల అభివృద్ధి తప్పనిసరని, టీజిఐపాస్ ద్వారా పెట్టుబడిదారులకు ప్రోత్సాహం అందిస్తూ, వారి అవసరాలకు అనుగుణంగా అనుమతులు వేగవంతంగా మంజూరు చేయాలని తెలిపారు. జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమీక్షలో భాగంగా టీజీ ఐపాస్ జూలో భాగంగా దరఖాస్తు చేసుకున్న 11 పరిశ్రమలకు 31 దరకాస్తులు రాగా, 20 అనుమతులు మంజూరు చేయగా మిగతావి పరిశీలనలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. టీ ప్రైడ్ పథకం లో దరఖాస్తు చేసుకున్న ఎస్సీ ఎస్టీ యూనిట్లగాను 19 యూనిట్లకు సబ్సిడీ మంజూరు చేయుటకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు కార్యక్రమంలో పరిశ్రమల శాఖ అధికారి రమేష్, జెడ్పి సీఈఓ రాంరెడ్డి, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి,జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, బల్దియా డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి , లీడ్ బ్యాంకు మేనేజర్ రాజు, సంబంధిత కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఏటూరునాగారం సాయిబాబా దేవాలయంలో

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



### ప్రత్యేక పూజా కార్యక్రమాలు.. అన్నప్రసాద వితరణ

### ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయు దంపతులు



ఏటూరునాగారం, జులై 10(మేజర్ న్యూస్ సూర్య): ఏటూరునాగారం మండల కేంద్రంలోని షిర్డీసాయి బాబా దేవాలయం లో గురువారం అంగ రంగ వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరణ చేసి,సాయి బాబా ను దైవంగా కూడా కాకుండా, గురువుగా కూడా పూజించి, ఉదయం నుండి అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు దేవాలయం అర్చకులు ఎల్లాప్రగడ సూర్య నారాయణ శర్మ, భాను ప్రకాష్ శర్మ, కమిటీ ఛైర్మన్ పెండ్యాల ప్రభాకర్, సభ్యులు కలిసి నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ దంపతులు ,ఎస్సై రాజ్ కుమార్, ప్రొబేషనరి ఎస్సై కుమార్ విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.విచ్చేసిన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఏ ఎస్పీ దంపతులను మర్యాద పూర్వకంగా కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.వారిని అర్చకులు ఆశీర్వదించారు.సాయి నాధుని ఆశీస్సులు ఎల్లా వేళలా ఉండాలని వారు ఈవిధంగా మొక్కు చెల్లించుకున్నారు.ఇదే కాకుండా మధ్యాహ్నం హారతి తర్వాత అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.మధ్యాహ్నం భజన కార్యక్రమం కూడా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి గ్రామస్తులు,భక్తులు వర్షం లెక్క చేయకుండా 2000 వేల మంది పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. అంతేకాకుండా రాత్రి 6.30 ని.లకు దేవాలయం నుండి సాయి నాదున్ని పుర వీధుల గుండా ఊరేగింపు కార్యక్రమం,భజన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి వేళ వచ్చిన భక్తులకు ఆల్పాహారం కమిటీ ఏర్పాటు చేశారు.ఇట్టి కార్యక్రమంలో ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ దంపతులు, స్థానిక ఎస్సై రాజ్ కుమార్, ప్రొబేషనరి ఎస్సై కుమార్,ఛైర్మన్ పెండ్యాల ప్రభాకర్, అర్చకులు ఎల్లా ప్రగఢ భాను ప్రకాష్ శర్మ, ఉపాధ్యక్షుడు బచ్చు.సతీష్, సహాయ కార్యదర్శి గంజి రమేష్,ఆలయ పర్య వేక్షకులు కడవెండి నరసింహ చారి, పూజారి సత్యం, బచ్చు సత్యనారాయణ, వెళగందుల మాధవ్, కోడం ప్రశాంత్, గౌరయ్య తిరుపతి, జగదీష్, కాత యాదగిరి, మహిళ భక్తురాలు సమ్మక్క, సుశీల, స్వప్న ,మణుగూరు నుండి విచ్చేసిన మహిళా సేవకురాళ్లు,కమిటీ సభ్యులు ,గ్రామస్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# గౌని అంజయ్య గౌడ్ మృతి కల్లు గీత కార్మిక సంఘానికి తీరని లోటు

### జెండా కప్పి నివాళులు అర్పించిన జిల్లా అధ్యక్షుడు పులి నర్సయ్య గౌడ్

తాడ్వాయి జూలై 10మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రానికి చెందిన గౌని అంజయ్య గౌడ్ కల్లు గీత కార్మిక సంఘం ములుగు తాలూకా బాధ్యత లు తీసుకొని కల్లు గీత కార్మికుల హక్కుల కోసం 35 సంవత్సరాలపాటు పని చేశారాని అయన మృతి చెందటం కల్లు గీత కార్మిక సంఘానికి తీరని లోటు అని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. అంజయ్య గౌడ్ గురువారం మృతి చెందిన విషయం తెలుసు కున్న జిల్లా కమిటీ ప్రతినిధి బృందం జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో తాడ్వాయిలో గౌని అంజయ్య గౌడ్ నివాసానికి చేరుకొని పార్దివం పై కల్లు గీత కార్మిక సంఘం జెండా ను కప్పి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కేజీకేస్ జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్ మాట్లాడుతు ములుగు తాలూకాలో గీతహక్కుల కోసం కార్మికులను సమీకరించి అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని అయన లేని లోటు కల్లు గీత కార్మిక సంఘానికి తీరని లోటు అని అన్నారు.అయన కుటుంబానికి సంఘం అండగా ఉంటుందని అంజయ్య గౌడ్ స్ఫూర్తితో కల్లు గీత కార్మికుల హక్కుల కోసం నిరంతరం పనిచేస్తామని పులి నర్సయ్యగౌడ్ అన్నారు.ఈ కార్యక్రమం లో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తమ్మెళ్ల సమ్మయ్య గౌడ్ జిల్లా నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్.జిల్లా కమిటీ సభ్యులు రంగు సత్యనారాయణ గౌడ్.పంజాల ఉదయ్ గౌడ్ చెవుగాని సాంబయ్యగౌడ్.చెవుగాని రఘు గౌడ్ వర్దెల్లి వెంకన్న గౌడ్ అరెల్లి ప్రభాకర్ గౌడ్ 20 మంది గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలి

### తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్నునరసయ్య



వర్ధన్నపేట జూలై 10 మేజర్ న్యూస్ సూర్య:ఈ నెల 20వ తేదీన వర్ధన్నపేటలో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలనీ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, మాదిగ ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల మహేష్ లు కోరారు. గురువారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణం లో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి జిల్లాలోని వివిధ మండలాల అంబేద్కర్ వాదులు విద్యార్థి సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి సమావేశాన్ని విజయవంతం చేయగలరని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ జంగిలి భాస్కర్, జనగాం చంద్రమౌళి, కొండేటి మహేందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంతరించిపోతున్న

# కళాలను కాపాడుకోవాలి



### మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్

వర్ధన్నపేట జూలై 10 మేజర్ న్యూస్ సూర్య: అంతరించిపోతున్న కలలను కాపాడుకునే బాధ్యత మన అందరి పైన ఉంది వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ అన్నారు. గురువారం గురు పౌర్ణమి సందర్భంగా వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో తక్కళ్లపెల్లి ప్రసాద్ రావు ( రిటైర్డ్ ఎం ఈ ఓ ) ఆధ్వర్యంలో చిందు యాక్షఘనం కళాకారులు గజవెల్లి వెంకన్న, బైండ్ల భవానిలా సంఘం కళాకారులు వెల్లమకంటి ఎల్లయ్య,యాదగిరి, కమ్మగోని సాంబమూర్తి(యోగ గురువులు ), సట్ల సమ్మయ్య( రంగస్థల కళాకారులూ )రొడ్డ యాకయ్య(గానా కళాకారులు )లను పూలమాల,శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న కళలని కలలు కలలుగా మిగిలిపోకుండా కలలను నిజం చేసే రీతిన భారత ప్రధాని నరేంద్ర మోడీ ఏదైతే కళాకారులను కళాభిమానం పాలను తయారుచేసిన గురువులను గురు పౌర్ణమి రోజు పూజించుకునే రీతిలో వారితోపాటు కళాకారులు అనగా చిందు, బైండ్ల, డబ్బు కళాకారులు అభిమానులు యోగా గురువులు, మారుమూల ప్రాంతాల్లో ఉన్న వాళ్ళందరినీ కూడా వాళ్ళ నైపుణ్యతను వెలుగులోకి తీసుకొచ్చి వాళ్ళందర్నీ చైతన్యవంతులు దేశానికి భారతీయ జనతా పార్టీ ఈ గురు పౌర్ణమి రోజు గురువులను పూజించుకుని సూచించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల



వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, పెద్దురి రాజు, తక్కళ్లపెల్లి శ్రీదేవి, రాయపురం కుమారస్వామి, చీపురు వెంకటస్వామి, దోమకొండ శ్రీనివాస్, సిద్ధం శ్రీనివాస్, కర్కా సోమిరెడ్డి, పోషలా సూర్యనారాయణ, గుడ్ల సుభాష్, కొట్టూరి రవి, నాంపల్లి శ్రీనివాస్, మహంత్, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాండ్ వాయిద్య కళాకారుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి



ములుగు రూరల్, జూలై 10 ( మేజర్ న్యూస్ సూర్య) : ఈ నెల 16న హన్మకొండలోని సిటిజన్ ఫంక్షన్ హాలు జరిగే బ్యాండ్ వాయిద్య కళాఖారుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు ఎం.డి. అంకూస్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం జరిగిన సమావేశానికి సంఘం మండల అధ్యక్షుడు తాళ్ల లక్ష్మినర్సయ్య అధ్యక్షతన నిర్వహించగా అంకూస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం బ్యాండ్ వాయిద్య కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, డి.జె లను పూర్తిగా నిషేధించి బ్యాండ్ వాయిద్య కళాకారులకు జీవనోపాదికి సహకరించాలని కోరారు. బ్యాంకులో సబ్సిడీపై రెండు లక్షల రూపాయలు వాయిద్య పరికరాలకు మంజూరు చేయాలని, 50 సంవత్సరాలుకు పైబడిన కళాకారు అందరికి పింఛన్ వర్తింప ముజూరు చేయాలని కోరారు. కళాకారులకు హెల్త్ కారడ్స్ కల్పించి కర్పోరేట్ ఆసుపత్రిలో ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రతి జిల్లాలో ప్రభుత్వం శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని, ప్రమాద బీమా వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ డిమాండ్ల సాధనకోసమే హన్మకొండ లష్కర్ బజార్ లోని సిటిజన్ ఫంక్షన్ హాల్ లో ఈనెల 16న రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించడం జరుగుతుందని, ఈ సదస్సును జిల్లాలోని బ్యాండ్, వాయిద్య కళాకారులు అధిక సంఖ్యలోహాజరై విజయవంతం చేయలని నిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చుంచు రవిందర్, కడారి సాంబయ్య, ధరుగుల ఐలయ్య, సంగు ఓదెలు, వైనాల కుమార్, గోంది సాంబయ్య, కట్ల మహేందర్ తదితరులు పాల్లోన్నారు.

## ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు

### ములుగు మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి



తాడ్వాయి జూలై 10మేజర్ న్యూస్ సూర్య : ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరికీ కృతజ్ఞతలు అని ములుగు జిల్లా నూతన మార్కెట్ చైర్మన్ రేగ కళ్యాణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా యొక్క పదవికి ప్రమాణ స్వీకారం చేయించిన మంత్రి సీతక్క కు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ కు జీవితాంతం రుణపడి ఉంటాను.ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్స్ యందు జరిగిన మార్కెట్ కమిటి చైర్మన్ పదవి ప్రమాణ స్వీకరాహోత్సవానికి విచ్చేసి విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ బంధువులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువుకు సన్మానం



స్టేషన్ ఘనపూర్, జులై 10,మేజర్ న్యూస్(సూర్య):వ్యాసమహాముని జన్మదినాన్ని గురు పౌర్ణమిగా అనగా గురువులను పూజించే రోజుగా జరుపుకుంటాము. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి గ్రామ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుసుమ రమేష్ ను శివునిపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ శివునిపల్లి అధ్యక్షుడు గౌరిశెట్టి అనిల్,సెక్రటరీ పులి వినయ్ గౌడ్, జోన్ చైర్మన్ డాక్టర్ మాదిరెడ్డి కరుణాకర్ రెడ్డి,మాజీ అధ్యక్షుడు ఎండి దస్తగిరి , తుమ్మనపల్లి రవికిరణ్, కౌడ లక్ష్మీనారాయణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



చిట్యాల, జులై 10 మేజర్ న్యూస్: మండలంలోని పలు గ్రామాల్లో మృతి చెందిన మృతుల కుటుంబ సభ్యులను గురువారం భూపాలపల్లి మాజీ శాసన సభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి పరామర్శించారు. మండలంలో జూకల్ గ్రామానికి చెందిన భాషబోయిన మల్లమ్మ ముచినిపర్తి గ్రామానికి చెందిన తూముల నర్సమ్మ, జడలపేట గ్రామానికి చెందిన మూల ఆదిరెడ్డిలు మృతిచెందగా వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దూత్ పల్లి గ్రామానికి చెందిన గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజగోపాలరావు ఇటీవల ప్రమాదం లో గాయపడగా ఇంటి వద్ద కోలుకుంటున్న అతనిని కలిసి పరామర్శించారు. ఆయన వెంట బీ ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్, నాయకులు పిట్ట సురేష్ బాబు, కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, రాజు, పుట్టపాక మహేందర్, జంబుల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# గుంతల మయంగా మారిన రోడ్డు



## అరచేతిలో వాహన దారుల ప్రయాణం

మల్హర్, జూలై 10 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయం మూల మలుపు సమీపంలోని తాడిచర్ల – పెద్దతూండ్ల ప్రదాన రహదారి గుంతల మయంగా మారింది. ఇటీవల కురుస్తున్న వర్షాలతో పూర్తిగా బురదమయంగా మారి పెద్ద పెద్ద గోతులు తయారయ్యాయి. దీంతో ఆ రహదారిగుండా వెళ్లాలంటేనే వాహనదారులు భయపడుతున్నారు. ఈ రోడ్డు గుండా నిత్యం పెద్దతూండ్ల, కిషన్రావుపల్లీ, తాడిచర్ల గ్రామాల ప్రజలు ప్రయాణిస్తుంటారు. అసలే వర్షాకాలం పైగా కెటిపిపి కి బొగ్గు తరలించేందుకు నిత్యం బొగ్గు లారీలు ఈ రోడ్డు పై వెళ్లడంతో బారిగ గుంతలు పడి ద్విచక్ర వాహన దారులతో పాటు వివిధ వాహన దారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గుంతల మయంగా మారిన రోడ్డును బాగు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### బిఆర్ఎస్ నాయకుడు రవిచంద్ర పుట్టిన రోజు సందర్భంగా

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన బిఆర్ఎస్ మండల నాయకులు బండి రమేష్

నర్సింహులపేట,జులై10 సూర్యా మేజర్ న్యూస్: డోర్నకల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకుడు డిఎస్ రవిచంద్ర పుట్టిన రోజు సందర్భంగా నర్సింహులపేట బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల యూత్ అధ్యక్షుడు బండి రమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్



గ్రామ శాఖ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్,మాజీ వార్డు సభ్యుడు ఎండి మదార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రుట్ ఫారం సమ్మక్క ఆలయంలో పూజారికి ఘన సన్మానం

గోవిందరావుపేట, జులై 10 (మేజర్ న్యూస్ సూర్య) మండలంలోని ఫ్రూట్ ఫామ్ గ్రామంలో దేవుడు సమ్మయ్య శిష్యులు గురు పౌర్ణమి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నలుమూలల నుండి విచ్చేసి గురువుని ఘనంగా సన్మానించడం జరిగింది. బహుజన పూజారుల శివశక్తుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం సమ్మయ్యని పలు రాష్ట్రాల గ్రామాల నుండి శివసత్తులు వచ్చి గురువుని సన్మానించి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది. మహాభారతంలోని రచయిత మార్చి వేద వ్యాసుని జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని



గురువారం పెద్ద ఎత్తున రాష్ట్రమే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి శిష్యులు విచ్చేసి గురువుని సత్కరించి పూలమానాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అందరిని దేవుడు సమ్మయ్య ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శిష్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.





## ఎడ్లపల్లి షిరిడి సాయిబాబా ఆలయంలో ఘనంగా గురు పౌర్ణమి



మల్హర్, జూలై 10 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్రావు మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం భక్తులు గురు పౌర్ణమి సందర్భంగా ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఉదయం నుండి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పంచామృత అభిషేకం, అలంకరణ, హారతి తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగాయి. అనంతరం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడ్లపల్లి, కొయ్యూరు, మల్లారం, కొండంపేట, రుద్రారం, తాడిచర్ల తదితర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావును మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్



టేకుమట్ల జూలై 10 మేజర్ న్యూస్ సూర్య :భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన రామచందర్ రావును టేకుమట్ల మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు నాయకత్వంలో బిజెపి బృందం బుధవారం హైద్రాబాదులోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి..శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి గ్రామస్థాయి నుండి బిజెపిని పటిష్టం చేయాలని గుర్రపు నాగరాజు గౌడ్ కు రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుని వలె పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ బిజెపి సీనియర్ నాయకుడు కుర సురేందర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శిలు బండారి సమ్మయ్య గాజుల అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# గురువులను సన్మానించాలి



**పాఠశాల వజ్రోత్సవ కమిటీ కార్యదర్శి మోడం కుమార్ స్వామి**

వర్ధన్నపేట జూలై 10 మేజర్ న్యూస్ సూర్య : గురువులు దైవంతో సమానులని తల్లిదండ్రులను గురువులను ఎల్లప్పుడూ పూజించాలని ఇల్లంద ప్రభుత్వ పాఠశాల వజ్రోత్సవ కమిటీ కార్యదర్శి మోడం కుమారస్వామి అన్నారు. గురువారం గురు పౌర్ణమి సందర్భంగా ఇల్లంద పాఠశాల ఆవరణలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఆర్ కృష్ణ అధ్యక్షతన గురువులను సల్మానించడం' అనే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని గ్రామంలోని 'వత్రోత్సవ కమిటి' వారు ఘనంగా జరిపారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వర్రోత్సవ కమిటి కార్యదర్శులు శ్రీ మోడెం కుమారస్వామి మాట్లాడుతూ గురువు అంటే దైవం కంటే మిన్నయని, అజ్ఞానాన్ని రూపుమాపీ జ్ఞాన జ్యోతులు వెలిగించేది గురువేనని, త్రిమూర్తుల కంటే మూలస్వరూపుడైన పరబ్రహ్మ గా గురువును మన వేదాలు వర్ణించాయని అందుకే గురువును గౌరవించు కోవాలన్నారు. మరో కార్యాదర్శి రాయబారపు కుమారస్వామి మాట్లడుతూ ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజున వ్యాస భగవానుడు జన్మించి, వేదాలను, చతుర్వేదాలుగా విభజించి భారత, భాగవతాలను భారత దేశానికి అందించిన ఆదిగురువు. ఈ ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజున ''జ్ఞానం' జన్మించిన రోజుకనుక ఆ జ్ఞాన జ్యోతి అయిన వ్యాసుడు జన్మించిన రోజును వ్యాస/గురు పౌర్ణమి అంటారని, వారిని గౌరవించడం మన విద్యక ధర్మమని కొనియాడారు. ఇల్లందలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని కూడా ఒకే వేదికపై శాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థినీ విద్యార్థులు ఉన్సాహంగా పాల్గొని గురువుల ఆశీస్సులు తీసుకొని ఆనందించారు' ఈ కార్యక్రమంలో వక్రోత్సవకమిటి సభ్యులు, గ్రామస్థులు, ఉపాధ్యా స్టాస్ సెస్టర్ సర్వన్, బి సుజాత, కే. శ్రీనివాసరావు, పి. సీవారాంరెడ్డి, ఎస్ కె. హసన్ ఆలీ, ఎస్. మాధవి. మమత, ఆ ఉమాదేవి, ఎన్. రాజు, శోభారాణి, కిషోరకుమార్, శ్రీధర్, జ్యోతి, స్వామి, రంజిత్ కుమార్, ఎన్ శంకర్, పీఎం శ్రీ ఎంపీపీఎస్ హెచ్ ఎం శ్రీమతి జొన్సి, ఉపాధ్యాయ బృందం , వక్రోత్సవ కమింటి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు .

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**భారీగా తరలివచ్చిన భక్తులు**

**ఆలయ ప్రాంగణంలో మహా అన్నదానం**

గణపురం,రూరల్ జులై 10 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని శ్రీ గణపతి దత్తాత్రేయ సహిత సాయిబాబా దేవాలయం లో గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజ అభిషేకం అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మా ట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష, ఏది ఆశించకుండా గురువు తన శిష్యుడికి విద్యను నేర్పిస్తారని. దాంతో శిష్యుడు తన సర్వస్వం గురువుకే అంకితం చేస్తాడని



అన్నారు. ఇదీ గురు శిష్యుల సంబంధం, ఏ రకమైన పేగుబంధం లేని పరమాత్మ సంబంధమని పేర్కొన్నారు. గురువులను ప్రతి విద్యార్థి గౌరవించుకునేందుకు కృషి చేయాలని, అప్పుడే సంస్కారవంతమైన విద్య లభిస్తుందన్నారు. విద్యార్థులు గురువు బాటలో నడిస్తే భవిష్యత్లో ఉన్నత శిఖరాలను అందుకునేందుకు వీలుంటుందని తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు వినయ్ భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.







## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో**

**ఉంచిన కమిటీ సభ్యులు**



వెంకటాపురంనూగూరు జూలై 10 సూర్య మేజర్ న్యూస్ :ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం ఆవరణంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజల్ని జరిపించారు ఈ కార్యక్రమంలో తెల్లవారుజాము నుండే మహిళలు పిల్లలు పెద్దలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఉదయం నుండి సాయిబాబా వారికి .ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు అనంతరం గురువారం మండపం వద్ద అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు భక్తులత పెద్ద ఎత్తున వెంకటాపురంలోని సాయిబాబా భక్తమండలి మరియు భక్తులు తదితరులు పెద్ద ఎత్తునహపాల్గొన్నారు

## కృష్ణ నది జాలాలపై పవర్పాయింట్ ప్రజేంటేషన్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు



వర్ధన్నపేట జూలై 10 (మెజర్ న్యూస్ సూర్య): హైదరాబాదులో జ్యోతిరావు పూలే ప్రజా భవన్లో కృష్ణనది జాలాలపై భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు నల్లమాధ ఉత్తమ్కుమారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప పాయింట్ ప్రజేంటేషన్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్డ్, మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలతో కలిసి వర్ధన పేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణా నదిలో రాష్ట్రానికి రావలసిన వాటాలపై నీటిపారుదల శాఖ రాష్ట్ర మంత్రి యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, నీటి పారుదల శాఖ అధికారు లు పవర్ ప్రజెంటేషన్లు వివరించినట్లు తెలిపారు.

## చలో మహబూబాబాద్...

### పెన్షన్ దారుల సభను జయప్రదం చేయండి.

### వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్..

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజ్..



కేసముద్రం, జూలై 10 రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం అందజేస్తున్న రూ.2 వేల పెన్షన్ రూ.4 వేలకు, రూ.4 వేల పెన్షన్ రూ.6 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్,విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో ఈనెల 13న మహబూబాబాద్ లో నిర్వహించనున్న సభకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా వస్తున్నందున, వస్తున్నారు కాబట్టి కే సముద్రం మండలంలోని వివిధ రకాల పెన్షన్ అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి వస్తే పెన్షన్లను పెంచుతామని తమ మేనిఫెస్టోలో పెట్టుకొని ప్రజలతో ఓట్లు వేయించుకొని ఇప్పటి వరకు పెన్షన్ పెంచడంలో జాప్యం చేస్తుందని, ప్రజలందరూ పెన్షన్ల కోసం ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ మండల నాయకులు వల్లందాస్ సుధాకర్ , వలందాస్ సుదర్శన్,కొమ్ము సంజీవ, కొమ్ము వీరయ్య,ఎస్.కె జానీ, వల్లందాస్ కట్టయ్య, కొమ్ము యాకయ్య,కొమ్ము సుకన్య ,కొమ్ము కమలమ్మ, పందుల ఎల్లమ్మ, కొమ్ము కలమ్మ, కొమ్ము మాధవి ,గడ్డం భూలక్ష్మి, ఇసంపల్లి మల్లమ్మ ,ఉబ్బ పెల్లి సాయమ్మ ,జల్లె పద్మ, మందుల మల్లమ్మ ,జల్లే మార్త, వల్లందాస్ అమృత, గుండేటి సుగుణ, కొమ్ము ముత్తమ్మ, కొమ్ము కొమరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫాంతో అధిక లాభాలు

### - కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి



మరిపెడ,జూలై 10,మేజర్ న్యూస్(సూర్య):ఆయిల్ ఫాం సాగుతో రైతులకు అధిక లాభాలు ఆర్జించవచ్చుని,వరి సాగు కన్నా రైతులకు ఈ సాగు శ్రేయస్కరమని కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి అన్నారు.గురువారం మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామానికి చెందిన రైతులు శ్రీరామ తారకం, శ్రీరామ శ్రీనివాస్ వారి 5ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న ఆయిల్ ఫాం మొక్కలను ఆయన నాటి మాట్లాడారు.రైతులకు ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్ ఫాం ను వేసుకోవాలని సూచించారు. వ్యవసాయఅధికారి వీరాసింగ్ మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటలతో రైతులకు కలిగే లాభాలను వివరిస్తూ వారికి దీర్ఘకాలికంగా ప్రయోజనాలను జిల్లా ఉద్యానవన,పట్టుపరిశ్రమ శాఖ,టీజీ ఆయిల్ ఫెడ్ వారితో కలిసి గ్రామ గ్రామాన ఆయిల్ ఫాం గురించి వివరించి వారు పంటవైపు మొగ్గుచూపేలా చేయటమే ధ్యేయమన్నారు.అనంతరం రైతు శ్రీరామ శ్రీనివాస్ మాట్లాడుతూ మూడేళ్ల క్రితం పక్క మండలలో ఓ రైతు ఆయిల్ ఫాం 20ఎకరాల్లో చేసి ఏడాదికి రూ.60లక్షలు ఆర్జించినట్లు విన్నాను. అదే తరహాలో తాను కూడా రెండేళ్ల క్రితం 10ఎకరాల్లో ఆయిల్ ఫాం వేశానని, ప్రస్తుతం మరో 5 ఎకరాల్లో పంట వేసినట్లు తెలిపారు. ఈ పంటకు కోతుల బెడద కూడా ఉండదని రైతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ ప్లాంటేషన్ మోటివేషన్ ఆఫీసర్ అఖిల్,జైన్ కంపెనీ ప్రతినిధి ఎల్లయ్య,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్, కాంగ్రెస్ నాయకులు కుడితి వెంకట్ రెడ్డి,ఉప్పలయ్య, మాలోతు బీకూ నాయక్, వంశీ,ఏఈవోలు సైదమ్మ, అరవింద్,శ్వేత,శృతి, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# 51 శాతం ఫిట్మెంట్ తో ఉద్యోగ ఉపాధ్యాయులకు తక్షణమే పీఆర్సీ అమలు






### డి ఏ లు,జూలై 2023 నుండి అమలు కావలసిన పీఆర్సీ ఇంకా పెండింగ్ లోనే...

### ఆర్థికంగా ఎంతో నష్టపోతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు...

### టీపీటీఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు బాలాష్టి రమేష్...

కేసముద్రం, జూలై 10:జూలై 2023 సంవత్సరం నుంచి అమలు చేయాల్సిన పీఆర్సీ ని 51 శాతం ఫిట్మెంట్ తో తక్షణమే అమలు చేయాలని తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబా బాద్ జిల్లా శాఖ అధ్యక్షులు బాలాష్టి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు గుండు సురేందర్, ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు ల నేతృత్వంలో మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శిస్తూ రెండో రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా శాఖ అధ్యక్షులు బాలాష్టి రమేష్ మాట్లాడుతూ..డిఏలు, మెడికల్ రీయంబర్స్మెంట్, జిపిఎఫ్ ఉపసంహరణ లతో పాటు 2023 జూలై నుంచి అమలు కావల్సిన పి ఆర్ సి ఇంతవరకు అమలు చేయకపోవడం బాధాకరమని తద్వారా ఉద్యోగ,ఉపాధ్యాయులు ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకు రాజ కీయాలు చేస్తూ ఇవ్వకూడని హామీలు ఇస్తూ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ ఉచితాల హామీలను నెరవేర్చడానికి నానా తంటాలు పడుతున్నారని, కాని ఉపాధ్యాయ,ఉద్యోగ వర్గాలకు హక్కుగా ఇవ్వాల్సిన డి ఏలు, పిఆర్సీలు మొదలగు వాటిని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శిం చారు.ఏరి కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వీటిని అమలు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని,రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. మండల శాఖ అధ్యక్షులు అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ.. రెండో రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం కేసముద్రం స్టేషన్, కేసముద్రం విలేజ్, కస్తూరిబా గాంధీ, మోడల్ స్కూల్, కల్వల తాళ్ల పూసపల్లి ఉన్నత పాఠశాల,అన్నారం ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, జిల్లా శాఖ ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రామ్ నర్సయ్య, మండల శాఖ ఉపాధ్యక్షులు అంజన్న, కొమ్ము రాజేందర్, కార్యదర్శులు బి.విజయ్ చందర్, జీ.మోహనకృష్ణ, బబ్బులు సురేష్ , పి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి పూజలో జనగామ డిసిపి.

జనగామ జిల్లా ప్రతినిధి. జులై 10(సూర్య):-జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో, శ్రీ రాఘవేంద్ర స్వామి,శ్రీ ఉమామహేశ్వర స్వామి, సీతారాముల ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ .పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదములు ఇవ్వడం జరిగింది.అయ్యగారు గంగు సాంబమూర్తి. కృష్ణమోహన్, రాణిని అనురాధ, హైమ, ప్రవీణ్, కిరణ్,శ్రీకాంత్, త్రయంబకేష్, అరుణ్ భక్తులు పాల్గొన్నారు.



## ఉత్కృష్ట సేవా పథకానికి ఎంపికైన డి సి పి ని సన్మానించిన టి.జి.యు




జనగామ జిల్లా ప్రతినిధి.జులై 10(సూర్య):–జనగామ వేస్ట్ జోన్ డిసిపి 2025 సంవత్సరానికి గాను ఉత్కృష్ట సేవా పథకానికి ఎంపికైన సందర్భంగా రాజమహేంద్ర నాయక్ కలిసి తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సన్మానించడం జరిగినది. కోశాధికారి చేల్లోజు నవీన్ చారి అయోధ్యలో ప్రత్యేక పూజలు చేయించి తెచ్చిన ప్రసాదాన్ని అందించడం జరిగింది కార్యక్రమంలో భాగంగా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఈ అవార్డు మన డిసిపి కి రావడం ఎంతో గర్వకారణం అన్నారు జనగామ పోలీసులు ఎప్పటికప్పుడు శాంతిభద్రతలు కాపాడుతూ ప్రతి విషయాన్ని తెలుపుతూ జర్నలిస్టులకు వారధిగా నిలుస్తూ జనగామ లా అండ్ ఆర్డర్ ను కాపాడుతున్నారు అన్నారు. అవార్డు గ్రహీత డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ నాకు ఈ అవార్డు రావడం సంతోషంగా ఉంది జనగామ ప్రజలకు నేను సేవలందించడం ఎంతో గర్వకారణం ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్ తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన టిఆర్ఎస్ నేతలు



తరిగొప్పుల జులై 10 మేజర్ న్యూస్ సూర్య ఇటీవల ప్రమాదానికి గురై శాస్త్ర చికిత్స అనంతరం తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని తరిగొప్పుల మండలంలోని మాజీ సర్పంచ్ తో పాటు వివిధ గ్రామాల టిఆర్ఎస్ నాయకులు గురువారం రోజున వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి నీ అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో అర్జుల సంపత్ రెడ్డి, బి రెడ్డి జాజిరెడ్డి బెల్లం రాజు ముక్కెర బుచ్చిరాజు యాదవ్ రవి రాజు కృష్ణమూర్తి మహేందర్ రాజు కిషన్ భీమయ్య శ్రీకాంత్ రాంబాబు యాదగిరి నర్సింలు చంద్రమౌళి వివిధ గ్రామాల టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## దశదినకర్మ కు హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు



ఆత్మకూరు జులై 10, మేజర్ న్యూస్ (సూర్య):ఆత్మకూరు మండల బిజెపి అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి తాత ఉప్పుగళ్ల రామచంద్రారెడ్డి ఇటీవల మరణించగా ఆ దశదినకర్మలో పాల్గొని మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం,దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, డబ్ల్యూ ఎం సి 15వ డివిజన్ అధ్యక్షులు లాదెళ్ల ప్రభాకర్,మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నా

# “వైభవంగా గురు పూజోత్సవం”



జనగామ జిల్లా ప్రతినిధి. జులై 10(సూర్య):–వేద వ్యాస మహర్షి జన్మతిథి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం..మహర్షులు, ఆచార్యులు, గురువులు మనకు నిత్యస్మరణీయులు –మోహనకృష్ణ భార్గవ.సనాతన వైదిక సంస్కృతిలో గురువే నిత్య ఆరాధ్యుడని, పరబ్రహ్మ స్వరూపమని మోహనకృష్ణ భార్గవ అన్నారు. గురువారం ఆషాఢమాస శుద్ధ పౌర్ణమి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. భగవాన్ శ్రీ వేద వ్యాస మహర్షి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, ముందు ప్రధాన కలశస్థాపన చేసి వ్యాసుల వారు, నవబ్రహ్మలు, సప్తర్షులను, గురుపరంపరా ఆచార్యులను ఆవాహన చేసి అష్టోత్తర శతనామాలతో, మహా నీరాజనం, మహా మంత్రపుష్పాలతో ఆరాధన జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేదవ్యాస మహర్షిని ఆరాధించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి మోహనకృష్ణ మాట్లాడుతూ సాక్షాత్ నారాయణుడి అంశగా జన్మించిన కృష్ణద్వైపాయనుడు వేదాన్ని సులభతరం చేసి ఋగ్వేద యజుర్వేద సామ అథర్వణ వేదాలుగా విభజించారని, అంతేకాకుండా అష్టాదశ పురాణాలను, అనేక ధర్మశాస్త్రాలను, బ్రహ్మసూత్రాలను రచించి అందించారని, వారి బోధనలే సనాతన వైదిక సంస్కృతికి పునాదులుగా నిలిచాయని అన్నారు. మహర్షులు చూపిన బాటలో ధర్మాన్ని అనుసరించడం ద్వారా విలువలతో కూడిన జీవితాన్ని పొందగలమని, ధర్మార్థ కామ్యమోక్షాలనే చతుర్విధ పురుషార్థాలను జయించడానికి, జీవిత సాఫల్యత పొందడానికి వైదిక ధర్మసూత్రాలు దోహదపడతాయని అన్నారు. జన్మతః మనందరం ఋషి ఋణగ్రస్తులము అవుతామని వారి ఋణాన్ని తీర్చుకోవడానికి నిరంతరం మహర్షులను, ఆచార్యులను, గురువులను ఆరాధించాలని అన్నారు. అంతేకాకుండా అనేక ధార్మిక విషయాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో విహెచ్పీ జిల్లా ఉపాధ్యక్షులు పాశం శ్రీశైలం, బచ్చు బాలనారాయణ, పట్టణ కోశాధికారి కుందారపు బైరునాథ్, కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, సభ్యులు ఉల్లెంగుల రాజు, అంచూరి రమేష్, కందాడి యాదగిరి, యెలసాని కృష్ణమూర్తి, రాంబాబు, చంద్రమౌళి, సత్యం, సంపత్ గౌడ్, వివేక్, పోచన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే మురళి నాయక్ గురించి మాట్లాడే అర్హత మీకు లేదు...



### శంతన్ రామరాజు...

మహబూబాబాద్ జులై 10 మేజర్ న్యూస్ (సూర్య)ఎమ్మెల్యే మురళీ నాయక్ గురించి మాట్లాడే అర్హత మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కు లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు శంతన్ రామరాజు అన్నాడు.గిరిజన సంక్షేమశాఖా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ స్థానిక ఎమ్మెల్యే మీద, కాంగ్రెస్ పార్టీ మీద చేసిన విమర్శలను తిప్పికొట్టారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నా శంతన్ రామరాజు మాట్లాడుతూ పదేళ్ల పాటు తెలంగాణలో విధ్వంసపు పాలన చేసిన మీరు ఎమ్మెల్యే మురళీ నాయక్ పై అవాకులు, చెవాకులు పేలడం సిగ్గుచేటన్నారు. మంత్రిగా ఉన్న సమయంలో ఈ జిల్లాకు మీరు చేసిందేమిటో చెప్పాలన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కాళ్లకు చెప్పులు లేకుండా తిరిగి బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని ఆయన కాళ్ళ దగ్గర పెట్టిన ఘనత మీకే దక్కిందని ఎద్దేవా చేశారు. మురళీ నాయక్ అంటే ఓ నిశ్శబ్ద విప్లవమని,రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మానుకోటకు 400కోట్ల నిధులు తెచ్చిన ఘనత మా ఎమ్మెల్యేకు దక్కిందన్నారు. కేటీఆర్, కేసీఆర్ మానుకోట పర్యటనలో మానుకోటకిచ్చిన 50 కోట్లు, వార్డుల మౌలిక సదుపాయాల కోసం 1కోటి 98లక్షల రూపాయల జీవోలు అన్నీ ఉత్తుత్తి జీవోలు అని ఆగ్రహం వెళ్లగక్కారు. ఆ జీవో కాపీలను చూపిస్తూ అవి నిజమైన జీవోలు అయితే అధికారంలో ఉండి గడ్డి పీకారా అని ప్రశ్నించారు. మీరు చేసిన పాపాలు శాపాలై మీకు ఓటమిని తెచ్చాయని అన్నారు. ఆ కడుపు మంటతో అహంకారంతో స్థాయిని మరచి విమర్శలు చేయడం తగదన్నాడు. కేసీఆర్ కుటుంబానికి కట్టప్పలా, కట్టు బానిసలా ఊడిగం చేసిన మీకు కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతికత లేదన్నారు. ఆరు గ్యారంటీలతో ప్రజా సంక్షేమ పథకాల అమలుతో తెలంగాణ భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్నామన్నారు. ఇకనైనా మీరుకాని, మీ కేటీఆర్ కానీ, మానుకోట బి అర్ ఎస్ నాయకత్వం కానీ ఇంకోసారి కారు కూతలు కూస్తే సహించేది లేదని హెచ్చరించారు. స్థాయిని మరిచి మీ కేటీఆర్ చేస్తున్న సవాలుకు మేము సరిపోతామని దమ్ముంటే మానుకోటకు ఇచ్చిన ఉత్తుత్తి జీవోలపై చర్చకు రావాలని ఓ కుర్చీని కూడా ఖాళీగా ఉంచామని అన్నాడు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీపార్టీ తరపున నిలబడటానికి కూడా అభ్యర్థులు దొరకరన్నారు. ఊరుకు ఒకరిద్దరు బాగుపడితే అది బిఅర్ ఎస్ పాలన, ఊరంతా బాగుపడితే అది కాంగ్రెస్ పాలన ఇందిరమ్మ రాజ్యమన్నాడు.ఈ కార్యక్రమంలో నాయకులు సత్యమనోరమ, కమ్మగాని కృష్ణమూర్తి, నారాయణ్ సింగ్, సిరిపురం వీరన్న, గుగులోత్ రాములు నాయక్, భానోత్ హరిసింగ్ నాయక్, లకావత్ పద్మ, గంద్రాతి మల్లేష్, భూక్య లక్ష్మి, మాధవి, రాము,తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదానం





శాయంపేట, జులై 10, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని సాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్ మాజీ సర్పంచ్ కందగట్ల రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా శ్రీ మచ్చ గిరి స్వామి దేవాలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యుల మంత్రోచ్చారణల మధ్య సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి అభిషేకం చేశారు.అనంతరం చైర్మన్ రవి మాట్లాడుతూ త్వరలోనే శ్రీ శ్రీ షిరిడి సాయిబాబా సత్సంగ మందిరాన్ని నిర్మించబోతున్నామని, మందిర నిర్మాణానికి సాయిబాబా భక్తులు ముందుకు వచ్చి తమ తమ సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా గురు పౌర్ణమి సందర్భంగా సొంతంగా అన్నదానం నిర్వహించడం ఆనందంగా ఉందని ఈ రకంగా శ్రీ షిరిడి సాయిబాబా తనకు కల్పించిన గొప్ప అవకాశంగా భావిస్తున్నానని ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం ఎమ్మార్వో కలవల సత్యనారాయణ, ఏసిపి వెంకటేశ్వరరావు తో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మత్స్యగిరి స్వామి దేవాలయం చైర్మన్ సామల బిక్షపతి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, మాజీ సర్పంచ్ బాసని శాంత,ట్రస్ట్ సభ్యులు సామల రవీందర్,గన్ను వేణు, కాంబత్తుల ప్రకాష్, బాసని వెంకటేశ్వర్లు, సంతోష్, జయ ప్రకాష్, మామిడి రాజు, శింగిరి కొండ రమేష్ గుప్తా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఒత్తిడి లేని నాణ్యమైన విద్యను బోధించాలి

### ఏ ఎం ఓ చంద్రశేఖర్ ఆజాద్



నెల్లికుదురుజూలై 10 మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఒత్తిడి లేని నాణ్యమైన విద్యను బోధించాలని మహబూబాబాద్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ఆజాద్అన్నారు .గురువారంమండలంలోని వావిలాల యంపియుపిఎస్ పాఠశాలను ఏ ఎం ఓ చంద్రశేఖర్ఆజాద్ఆకస్మికతనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూతరగతి గదిలో విద్యార్థులు బోధించే విధానాన్ని విద్యార్థుల హాజరు పట్టికను,ప్రారంభ పరీక్షఎఫ్ ఎల్ ఎన్,ఎల్ ఐ పి,పిటీఎం సంబంధించిన రికార్డులను పరిశీలించడంజరిగిందనిఅన్నారు. ఉపాధ్యాయులతోవిద్యార్థులకుబోధించేవిషయంపైపలుసూచనలు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, ఉపాధ్యాయులుచంద్రశేఖర్,సంతోష్,కనీజ్ కస్నూల్ వరా,నవీన్,ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నడి కూడ, మండలంలో ముగ్గురు ఎమ్మార్వోలు ముగ్గురు ఎంపీడీవోలు బదిలీ

### అధికారులకు కలిసి రాని నూతన మండలం

### పని ఒత్తిడి వేధింపు లు ఆరోపణలు కారణమా?

నడి కూడ, జూలై 10, మేజర్ న్యూస్ సూర్య, పరకాల నియోజకవర్గం లో నూతనంగా ఏర్పడిన నడికుడ మండలం అధికారులకు కలిసి రావడం లేదు.

అధికారులకు తాము చెప్పిన పనులు చేయాలని నేతలు ఒత్తిడి చేయడంతో మండలం లో కీలకంగా పనిచేస్తున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండల రెవెన్యూ అధికారి తమ విధులు నిర్వహించేందుకు గతంలో జంకె పరిస్థితి నెలకొంది. రాజకీయ నేతలు ప్రజా ప్రతినిధులు చెప్పిన పనులు చేయడం లేదని ఆరోపణలతో గతంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక జాబితా సవరణలు చేయాలని అడిగినందుకు ఒప్పుకోకపోవడంతో అతనిని దీర్ఘకాలిక చెరువుపై వెళ్లాలని ఒత్తిడి మూలంగా అతను వెళ్ళినట్టు గతంలో ప్రచారం జరిగింది. దీర్ఘకాలిక సెలవు పై వెళ్లిన ఆయనకు కొన్ని నెలలు మరో మండలంలో నియమించకపోవడం గమనార్హం.మండలంలో కీలకంగా పనిచేస్తున్న తాసిల్దార్ మండల పరిషత్ అధికారులు గ్రామాల్లో అవగాహన పెంచుకునేందుకు తన సిబ్బందిపై పట్టు బిగించి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకుని వెళ్లాలంటే కొంత సమయం పడుతుంది. అయితే అందుకు భిన్నంగా నడికుడ మండలం మాత్రం నెలల సమయంలోనే అధికారి బదిలీపై వెళ్లడం మరో అధికారికి ఇన్చార్జి లేదా పూర్తిస్థాయి బాధ్యత అప్పగించడం ఆ అధికారి పట్టు సాధించే లోపే బదిలీ ఇతర కారణాలతో వెళ్లడం విమర్శలకు తావిస్తోంది. మండలంలో సమన్వయంతో పని చేయవలసిన అధికారులు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకోవడం సిబ్బందిపై పట్టు లేకపోవడంతో నడికుడ మండలం అభివృద్ధిలో వెనుక పడుతుందని పలువురు విమర్శిస్తున్నారు. బాధ్యతలు చేపట్టిన అధికారులు మండలంలోని గ్రామాల్లో అభివృద్ధి ముందుకు ఎలా తీసుకొని వెళ్తారనేది వేచి చూడవల సిందే.

# అర్హులైన పద్మశాలీలకు ఆసరా పెన్షన్ కల్పించాలి




### పద్మశాలిలపై చిన్నచూపు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు వంగర సాంబయ్య

శాయంపేట, జులై 10, మేజర్ న్యూస్ సూర్య : అర్హులయి ఉండి 50 సంవత్సరములు నిండిన ప్రతి పద్మశాలి కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్ కల్పించాలని . తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం శాయంపేట మండల అధ్యక్షుడు వంగరి సాంబయ్య అన్నారు.ఈ సందర్భంగా గురువారం మండల పద్మశాలి నాయకులతో కలిసి మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఫణి చంద్రకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 50 సంవత్సరాలు నిండిన అర్హులైన పద్మశాలి కులస్తులందరికీ జియో ట్యాగ్ తో సంబంధం లేకుండా ఆసరా పెన్షన్లు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు 1500 మంది పద్మశాలి చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ నేటికీ అదే పద్ధతి కొనసాగుతుందని ఆవేదన చెందారు. చేనేత కార్మికుల ఆత్మహత్యల నివారణకు తక్షణమే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో చేనేత కార్మికులకు మరియు పవర్లూమ్స్ కార్మికులకు సరిపడ పనిలేదని, పని లేకపోవడంతో కుటుంబ పోషణ భారమై ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రాష్ట్రంలో చేనేత కార్మికుల ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి అర్హులైన చేనేత కార్మికులకు 5000 రూపాయల ఆసరా భరోసా కల్పించాలని అన్నారు. చేనేత కార్మికులు మరణిస్తే వారి స్థానంలో వారి భార్యలకు ఆసరా పెన్షన్ ఇవ్వాలని,కానీ గత ప్రభుత్వం మాదిరిగానే భర్తల చనిపోతే భార్యలకు ఆసరా పెన్షన్లను ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. భర్తలు చనిపోయి పెండింగ్లో ఉన్న ఆసరా పెన్షన్లను వారి భార్యలకు తక్షణమే అందజేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి దిడ్డి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి సామల ధనుంజయ్, జిల్లా నాయకులు బాసని బాలకృష్ణ, మండల మహిళా అధ్యక్షురాలు భాసని శాంత, నాయకులు చిందం రవి, బాసని మల్లికార్జున్, దిడ్డి ప్రభాకర్, ముదిగొండ సంతోష్, మోత్కూరి సత్యనారాయణ, కొండ ముకుందం, వనం దేవరాజు, కోమటి రాజశేఖర్, దాసరి రవి, రంగు మహేందర్, గొట్టిముక్కుల రాజు, బంక రమేష్, బూర సంతోష్ పాల్గొన్నారు.

# బీవీపీ కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం.

హసన్పర్తి, జులై 10, మేజర్ న్యూస్ (సూర్య).భారత్ వికాస్ పరిషత్ నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకమని బివిపి ఓరుగల్లు శాఖ అధ్యక్షుడు డాక్టర్ సుధీర్ కుమార్ అన్నారు. గురువారం హంటర్ రోడ్డు నంది హిల్స్లోని భారత్ వికాస్ పరిషత్ జిల్లా కార్యాలయంలో బీవీపీ స్థాపన దివస్ బివిపి ఫౌండేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ.. 1963 జులై 10న డాక్టర్ సూరజ్ ప్రకాష్ తొలిసారిగా ఢిల్లీలోని భారత్ వికాస్ పరిషత్ అనబడే సేవా సంస్థను స్థాపించినట్లు తెలిపారు. భావసారుభ్యత కలిగిన పలువురు పెద్దలు సమాజసేవ చేయటం అనే భావనను ముందుంచిన వ్యక్తి డాక్టర్ సూరజ్ ప్రకాష్ అని కార్యదర్శి కే సత్యనారాయణ అన్నారు. డాక్టర్ సూరజ్ ప్రకాష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గురువారం గురు పౌర్ణమి పునస్కరించుకొని గురువులను, తల్లిదండ్రులను పూజించు కోవాలని ఆయన




అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బి.ఎన్.రెడ్డి, జైపాల్ రెడ్డి, కమలామనోహర్, చంచలగర్వాల్, వివేకానంద ప్రసాద్, దామోదర్, రామానుజన్, కేశవరెడ్డి, మాధురి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం





కమలాపూర్ జూలై 10 మేజర్ న్యూస్ సూర్య :- గురు పౌర్ణమి పురస్కరించుకొని కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెంలో శ్రీ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి సేవా సమితి సభ్యులు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గురువు కేవలం పాఠాలు చెప్పే వ్యక్తి కాదు అని మనలోని చీకటిని పారద్రోలి వెలుగునిచ్చే దీపం అని అన్నారు. గురువు కొవ్వొత్తిలాంటివాడని ఇతరులకు దారి చూపడానికి తనని తాను కరిగిస్తాడని కొనియాడారు. అనంతరం దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సాయి సేవా సమితి సభ్యులు సదానందం,రవి,దేవేందర్,శివాజీ,నాగరాజు,మల్లేష్,రాజు,మురళీ, వేణు,జీడయ్య,ప్రసాద్,మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

### - వంగపల్లి కల్లు మండువా ను పరిశీలించిన ఎక్సైజ్ ఎస్సై వెంకన్న



కమలాపూర్ జులై 10 మేజర్ న్యూస్ సూర్య :- గ్రామాల్లో కల్లును కల్తీ చేసి అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ ఎస్సై వెంకన్న హెచ్చరించారు. గురువారం కమలాపూర్ మండలంలోని వంగపల్లి కల్లు మండువా ను స్థానిక సీఐ హరికృష్ణ తో కలిసి పరిశీలించారు. అక్కడే ఉన్న కల్లు గీతా కార్మికుల నుండి 3 శాంపిల్స్ కల్లు తీసుకుని ఎక్సైజ్ ల్యాబ్ కి పరిశీలన కోసం పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్తీ కల్లు తీసుకుని అస్వస్థతకు గురైనట్టు గతంలో చాలా చోట్ల వార్తల్లో చూశామని అందుకే ముందస్తు జాగ్రత్తగా మండలంలో ఎక్కడ కూడా కల్తీ కల్లు అమ్మకుండా ఉండేందుకు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. కల్లు ద్వారా ఆరోగ్య చిట్కాలు అనేకం ఉన్నాయని అలా అని అధిక సంఖ్యలో కల్లు తాగడానికి వచ్చే వారికి కల్తీ కల్లు ఇచ్చి అనారోగ్యం పాలు చేయొద్దని సూచించారు.

# కుల విభజన కాదు, ఏకీకృత విద్య కావాలి



### టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి సంగ శ్రీనివాస్

నెల్లికుదురు జులై 10 మేజర్ న్యూస్ (సూర్య) విద్యార్థుల మధ్య కులాల అంతరాన్ని పెంచే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల విధానం కాకుండాఒకే తరగతిలోఅన్నిసామాజికవర్గాలపిల్లలకు బోధించే ఇంటిగ్రేటెడ్ స్కూల్ విధానం అమలు చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సంగ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పీఎస్ టెంపుల్ కాలనీ, పీఎస్ టీ క్యా తండా, పీఎస్ హేమ్ల తండ, %ఖూా% రామన్న గూడెం స్కూల్ లలో టిపిటిఎఫ్ నెల్లికుదురు మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కులానికో గురుకులం ఏర్పాటు చేసి విద్యార్థుల మధ్య కుల విభజనను పెంచిందని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం కూడా గత విధానాలను అనుసరిస్తూ కేవలం పేరు మార్చి ఇంటిగ్రేటెడ్ స్కూల్ అని పిలుస్తూ కులాలవారీగా విద్యార్థులను విభజించే ప్రయత్నం చేస్తోందని అన్నారు.అన్ని సామాజిక వర్గాల విద్యార్థులు ఒకే తరగతిలో చదువుకునే విధానం అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుత పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ,అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా పిఆర్సి ప్రకటించకపోవడం విచారకరమని అన్నారు.అలాగేపెండింగ్ బిల్లుల చెల్లింపుకు నెలకు 700 కోట్లు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ, కేవలం180 కోట్లు మాత్రమే విడుదల చేసిందని, మిగిలిన 520 కోట్లు వెంటనే విడుదల చేసి పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల కమిటీ సభ్యులు మధు బాబు, సంధ్య రాణి, సమత, మచ్చ సోమయ్య, రమేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను పరిష్కరించడానికి సహకరించండి





### జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ.

మహబూబాబాద్ టౌన్ జూలై 10 మేజర్ న్యూస్ (సూర్యమహబూబాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో రెవిన్యూమరియు పోలీసు అధికారులతో గురువారం పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలనే ప్రధాన ఏజెండాగా సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మాట్లాడుతూ క్రిమినల్ కేసులను త్వరగా పరిష్కరించాలంటే జైల్లో ఉన్న ఖైదీలను కోర్టులో సకాలంలో హాజరు పరచాలని,పెండింగ్ వారెంట్లు త్వరగా క్లియర్ చేయాలని,సాక్షులను సరైన సమయంలో హాజరు పరచాలని,విచారణ అధికారులు తమ తమ విచారణలను త్వరగా ముగించి కోర్టు కు సహకరించాలని తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో, సీనియర్ సివిల్ జడ్జి శాలిని, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్వాతి మురారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరవపల్లి కృష్ణ తేజ్, తొర్రూర్ జూనియర్ సివిల్ జడ్జి దీరజ్ కుమార్,డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతిరావు, జిల్లా కోర్టు పరిపాలనాధికారి క్రాంతి కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్ల్, ఎక్సైజ్ ఉన్నతాధికారులుకృష్ణకిషోర్,డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ తొర్రూరు పాల్గొన్నారు..

## సాయిబాబా ఆలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు...

## సుమారు 3000 మందితో మహా అన్నదనంలో భక్తులు పాల్గొన్నారు.

## గంధంతో సాయిబాబాని అలంకరణ చేశారు.







మహబూబాబాద్ టౌన్, జూలై 10, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయానికి పోటెత్తినారు. గురువారం గురు పౌర్ణమి సందర్భంగా షిరిడి సాయిబాబా మందిరం నందు ఉదయం 5-00 గంటల నుండి 6:30 నిమిషాల వరకు పంచామృతములతో ఆవుపాలు, తేనే, నెయ్యి, పెరుగు, పంచదార, పండ్లరసాలు, విభూతి, గంధం, పన్నీరు తో అభిషేకాలు నిర్వహించారు. అలంకరణ విశేష పూజ. మంత్రపుష్పము. ఉదయం 8-30 గంటల నుండి మధ్యాహ్నం 12-00 గంటల వరకు భజన బృందం వారిచే అద్భుతమైన భజన, సాయి నామ సంకీర్తన కార్యక్రమం జరిగింది.

తదుపరి మధ్యాహ్న హారతి, అన్నప్రసాద వినియోగం జరిగింది. సాయంత్రం బాబాకి మల్లెపూల పుష్పాలతో పూజ, పల్లకి సేవ, వైభవంగా నిర్వహించారు.

## అనుమానాస్పద స్థితిలో తల్లీ కొడుకుల మృతి కలకలం



జనగామ జిల్లా ప్రతినిధి.జులై 10 (సూర్య):-: అనుమానాస్పద స్థితిలో తల్లీ కొడుకుల మృతి కలకలంజనగామలో అనుమానాస్పద స్థితిలో తల్లీకొడుకుల మృతి కలకలం రేపింది. స్థానికుల వివరాల ప్రకారం, కాంగ్రెస్ సీనియర్ నేత రామ్ దయాకర్ రెడ్డి తల్లి గిర్నిగడ్డలోని తమ ఇంట్లో కొడుకుతో కలిసి అనుమానాస్పదంగా మృతిచెందారు. విషయాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# ఇందిరమ్మ ఇండ్లు రాలేదని గ్రామ ప్రజల ఆందోళన.



### -ఎమ్మెల్యే పర్యటనను అడ్డగించిన గ్రామస్తులు.

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, జులై 10.మండలంలో అభివృద్ధి పనులకు గాను ప్రజా పాలనలో భాగంగా ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య మండలంలో పర్యటనలో భాగంగా గురువారం బాలాజీ పేట గ్రామంలో తీత్రీ తండా,శోక్ల తండ,వెంకట్రాంపురం గ్రామ ప్రజలు మా గ్రామాలకు అర్హులైన వారికీ ఇందిరమ్మ ఇండ్లు ఎందుకు ఇవ్వలేదని,అర్హులైన వారు ఉన్నా కానీ పక్షపాత ధోరణి ఎందుకు చూపిస్తున్నారని, అర్హులైన వారు ఇండ్లు లేని నిరుపేదలకు ఎందుకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం లేదని,ఎమ్మెల్యే,మండల నాయకుల ఎదుట స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఎస్ఐ తిరుపతి తమ సిబ్బంది తో ఆందోళనకారులను సముదాయించి అక్కడ నుండి పంపించారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ నాగరాజు,ఎంపీడీవో విజయలక్ష్మి,సిఐ రవికుమార్,ఇందిరమ్మ ఇళ్ల హౌసింగ్ సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అఖండ విజయం తథ్యం





### కాంగ్రెస్ పట్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేక గాలి వీస్తోంది

### బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులే బీఆర్ఎస్ ను గెలిపిస్తాయి

### బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి

దేవరుప్పుల జూలై 10 మేజర్ న్యూస్ (సూర్య):రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అఖండ విజయం తథ్యమని బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం ఎంపీటీసీ పరిధి ధర్మగడ్డతండా సీతారాంపురం గ్రామాల ముఖ్య నాయకులకు కార్యకర్తలకు సన్నాహక సమావేశం సీతారాంపురం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బస్వ వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుందర్ రాంరెడ్డి సీతారాంపురం ఎంపీటీసీ పరిధి ఇన్చార్జి చింత రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేక గాలి వీస్తోందని, కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోవడంతో అన్ని వర్గాల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత పవనాలు వీస్తున్నాయని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలు 6 గ్యారెంటీలను తుంగలో తొక్కి పూటోకో మాట మారుస్తుందని గుర్తు చేశారు. రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు వంటి కార్యక్రమాలు స్థానిక సంస్థల ఎన్నికల స్టంట్ లని కాంగ్రెస్ పార్టీని హెద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ పైన ప్రజలు పూర్తిగా విశ్వాసం కోల్పోయారని, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేశం వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్ నాయక్ మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య భూక్యా జనార్ధన్ ధర్మ గడ్డ తండా గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆవుల వీరన్న గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి స్థానిక సీనియర్ నాయకులు బస్వ రమేష్ రుద్రోజు వీరాచారి పైండ్ల రవి గుడుగుంట్ల మల్లయ్య భాస్కర్ భాషిపాక కొండయ్య మహమ్మద్ యాకుపాషా దూడల సంపత్ దూడల కొమురయ్య వన్నెకల భీమేష్ ఎలకొండ ఆంజనేయులు పాషా భూక్యా మంత్రు నాయక్ శ్రీనునాయక్, పంగ వెంకన్న తేజ మూర్తి కోఠి నాయక్ బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల సోషల్ మీడియా యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పరిశీలన








**- లబ్ధిదారులు త్వరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలి.**

**- ఇసుక రీచ్ ల నుండి ప్రభుత్వం నిర్దేశించిన రవాణా చార్జీలు చెల్లించి ఇసుకను ఉచితంగా పొందవచ్చు.**

**- పంచాయతీ కార్యదర్శి నుండి అనుమతి పత్రం తీసుకోవాలి**

**ఎంపీడీవో గుండె బాబు**

కమలాపూర్ జులై 10 మేజర్ న్యూస్ సూర్య :- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని నిర్మాణానికి అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని, ఇసుక రీచ్ ల నుండి ప్రభుత్వం నిర్దేశించిన రవాణా చార్జీలు చెల్లించి ఇసుక ఉచితంగా పొందవచ్చునని ఎంపీడీవో గుండె బాబు తెలిపారు. గురువారం కమలాపూర్ మండలంలోని గోపాలపూర్, శనిగరం, మాదన్నపేట గ్రామలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి అనుమతి తీసుకుని ఇసుకను పొందాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం గ్రామపంచాయతీలలో నిర్వహించాల్సిన 82 రకాల రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, రిజిస్టర్లు అప్డేట్ చేయడంలో నిర్లక్ష్యం గా వ్యవహరించిన పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే ఉపాధి హామీ పథకం కింద చేస్తున్న క్యాటిల్ షెడ్లు, పండ్ల తోటల పెంపకం, వన మహోత్సవానికి సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, ప్రతి ఇంటికి ఆరుకు పైగా మొక్కలు పంపిణీ చేయాలని వాటి సంరక్షణ లబ్ధిదారులు చూసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. నర్సరీల నిర్వహణపై కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. నర్సరీలో ఉన్న మొక్కలన్ని షిఫ్టింగ్, గ్రేడింగ్ చేసి పెద్ద మొక్కలన్ని ఒకవైపు, ఖాళీగా ఉన్న బ్యాగులన్నీ ఒకవైపు ఉండేలా చూడాలన్నారు. ఖాళీగా ఉన్న బ్యాగులలో ఈత, వేప, అల్ల నేరేడు గింజలు వేయించాలన్నారు. నర్సరీ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి అన్నారు. నీటి కొరత లేకుండా శాశ్వత పరిష్కార మార్గం ఎంచుకోవాలన్నారు. నర్సరీ చుట్టూ ఫెన్సింగ్, క్యాటిల్ ట్రాప్ తప్పనిసరిగా ఉండాలన్నారు. నర్సరీలోని ప్రతి బెడ్డు వద్ద మొక్కల వివరాలు తెలుపుతూ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ నర్సరీ నాది నా పిల్లలను ఎలా చూసుకుంటానో నర్సరీని అలానే చూసుకుంటా అనే మనస్తత్వం కలిగిన మంచి వన సేవకున్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. నర్సరీ బెడ్లలో ఇలాంటి గడ్డి లేకుండా చూసుకోవాలని, నర్సరీలో రెవెన్యూ ప్లాంటేషన్ కు, కమ్యూనిటీ ప్లాంటేషన్ కు అవసరమైన మొక్కలు పెంచాలని కోరారు. నర్సరీ రిజిస్టర్ ను అప్డేట్ చేసుకోవాలని, కోతుల భారీ నుండి నర్సరీని రక్షించుకొనుటకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. శనిగరము గ్రామపంచాయతీ పరిధిలోగల నర్సరీ నిర్వహణ, రికార్డుల నిర్వహణ, ఉపాధి హామీ పనుల విషయంలో, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పంచాయతీ కార్యదర్శి ప్రవళిక పనితీరు బాగుందని ప్రవళికను మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఆదర్శంగా తీసుకొని రికార్డులు సక్రమంగా ఉండేలా సకాలంలో పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ రమేష్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ కార్తీక్, పంచాయతీ కార్యదర్శులు చైతన్య, భగవాన్ రెడ్డి, ప్రవళిక, క్షేత్ర సహాయకులు వెంకటస్వామి, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన సింగపురం ఇమ్మానియేల్ రాజ్...

స్టేషన్ ఘనపూర్, జులై 10,మేజర్ న్యూస్(సూర్య):టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర కుమారుడు యువ నాయకుడు సింగపురం ఇమ్మానియేల్ రాజుజనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కు చెందిన పసుల రవి అనూష దంపతుల కుమార్తె కృత్తిక పుష్పలంకరణ వేడుకకు గురువారం హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్లూరి మౌనిక,జిలా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సింగపురం నాగయ్య, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జీడీ కోర్నెల్,మహిళ మండలాధ్యక్షురాలు చింత జ్యోత్స్న, ప్రధాన కార్యదర్శి నారగోని పద్మ , ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు సింగపురం దయాకర్ ,తిరుమలనాథ స్వామి దేవస్థాన మాజీ వైస్ చైర్మన్ రెడ్ల సమ్మయ్య, చిల్పూర్ బిసి సెల్ అధ్యక్షుడు బాలరాజు ,చిల్పూర్ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ మనీ ,సీనియర్ నాయకులు తాటికొండ సంపత్,సరితా ,యువ నాయకులు ప్రతిష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి బీసీ ఎస్సీ ఎస్టీ జేపీసీ హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ మైదం రవి



ఆత్మకూరు జులై 10, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండల కేంద్రంలో హనుమకొండ జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేపీసీ కోఆర్డినేటర్ మైదం రవి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ %రాజ్యాధికార సాధన జేపీసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు విద్యార్థులు బడిబాట పట్టాలంటే ఆర్టీసీ ఉచిత బస్సులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆత్మకూర్ తహసిల్దారు కు వినతి పత్రం ఇచ్చారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి సరైన రవాణా సౌకర్యాలు లేక గ్రామీణ,ఏజెన్సీ ప్రాంతాల్లో అనేక ఇబ్బందులకు గురవుతున్న కారణం చేత ప్రభుత్వమే వారికి పాఠశాల వారీగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ.. మండలానికి 10 బస్సులు కేటాయించి విద్యార్థులను ఇంటి దగ్గర నుండి స్కూలు వరకు తీసుకెళ్లి మళ్ళీ స్కూల్ నుండి ఇంటి దగ్గర దింపాలని కోరారు. ఈ డిమాండ్ ను వెంటనే నెరవేర్చకపోతే త్వరలో భారీ ధర్నాకు సిద్ధమవుతామని ఆత్మకూర్ మండలం హనుమకొండ జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేపీసీ ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మండల బీసీ ఎస్సీ ఎస్టీ జేపీసీ బాగాజీ రజనీకాంత్, మొరయ్య, రంజిత్, జస్వంత్, రాహుల్ పాల్గొన్నారు.

## శాకాంబరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ చండికా అమ్మవారు.. శ్రీ సోమేశ్వర ఆలయంలో ఘనంగా శాఖాంబరి ఉత్సవాలు



పాలకుర్తి జూలై 10 మేజర్ న్యూస్ (సూర్య)ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ%శీ%లోని శ్రీ చండిక అమ్మవారి దేవాలయంలో పార్వతీదేవి శాకాంబరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. గురువారం ఆషాఢ శుద్ధ పౌర్ణమి శాకాంబరీ దేవి సందర్భంగా సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం, శ్రీసుక్త పూజ విధానముగా విశేష అలంకరణ, సుమారు 3క్వింటాల కూరగాయలు, ఆకుకూరలతో అమ్మవారిని శాకాంబరీ దేవిగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు , అర్చకులు, దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ మొక్కలు నాటిన ఎమ్మెల్యే.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జులై 10.ఉద్యాన,పట్టు పరిశ్రమ తెలంగాణ రాష్ట్ర నూనెగింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో గురువారం బయ్యారం మండలంలోని ఉప్పలపాడు గ్రామపంచాయతీలో గొల్లగూడెం గ్రామం వద్ద మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.అందులో భాగంగా ఆయిల్ పామ్ మొక్కలు నాటడానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, సొసైటీ ఛైర్మెన్ మూల మధుకర్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్ గాదుల కేతమల్లు,ఎస్ఐ తిరుపతి,మాజీ సర్పంచ్ రాజు,వ్యవసాయ అధికారి రాంజీ,ఏఈఓ అఖిల్,ఆయిల్ ఫిల్డ్ మానిటరింగ్ ఆఫీసర్ కర్నాకర్

ఫినాలెక్స్ ఎఫ్ఓ కోటి అరుణ్ ,ప్రజా ప్రతినిధులు, రైతులు, పెద్ద ఎత్తున తరలివచ్చి మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అనంతరం ఆయిల్ పామ్ పంట లాభాల గురించి, ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ గురించి ఎమ్మెల్యే గ్రామస్తులకు వివరించారు.

# జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ ఆధ్వర్యంలో "కరెన్సీపై డా. బి.ఆర్.అంబేద్కర్ ఫోటో ముద్రించాలి"అనే ఉద్యమం ప్రారంభం

### కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా జేరిపోతుల పరశురామ్



జనగామ జిల్లా ప్రతినిధి. జులై 10(సూర్య):-దేశ ప్రధానికి లక్ష పోస్ట్ కార్డ్స్ ఉద్యమం లో భాగంగా జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ ఛైర్మన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ అధ్యక్షతన 10వేల పోస్ట్ కార్డ్స్ కార్యక్రమాన్ని డా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ కరెన్సీ నోటుపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని డిమాండ్ చేస్తూ ఒక ప్రత్యేక ఉద్యమాన్ని ప్రారంభించాం. ఈ ఉద్యమం భాగంగా ప్రథమ దశలో 10,000 పోస్ట్ కార్డులను ముద్రించేందుకు మా సొసైటీ సహాయంగా నిలిచింది ఈ ఉద్యమానికి జనగామ జిల్లాలో శుభారంభం జరిగింది. భవిష్యత్తులో ఈ ఉద్యమాన్ని జిల్లా నలుమూలలకు విస్తరించేందుకు నూతన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుంటున్నాం.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనగామ ప్రముఖ వైద్యులు,తాజా మాజీ కౌన్సిలర్లు అంబేద్కర్ వాదులు,వార్డు సభ్యులు మరియు పాల్గొన్న జనగామ పట్టణ ప్రజలకు ప్రతి ఒక్కరికీ జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ తరుపున హృదయ పూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఈ సమావేశంలో పాల్గొన్న వారందరూ డా.బి ఆర్ అంబేద్కర్ చిత్రాన్ని కరెన్సీపై ముద్రించాలన్న ఆలోచనకు సంఘీభావం తెలియజేస్తూ, దీని కోసం కృషి చేయాలన్న సంకల్పంతో ముందుకు వచ్చారు.

## రైతు మిత్ర ఫర్టిలైజర్ షాపును ఆకస్మిక తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి గంగాజమున




శాయంపేట, జూలై 10, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొప్పుల గ్రామంలో గల రైతు మిత్ర ఫర్టిలైజర్ షాప్ ను పరకాల వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస్ మరియు శాయంపేట పోలీస్ సిబ్బందితో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా అనుమతి లేని 63 కంపెనీల బయో మందులను మరియు 35 కంపెనీలకు సంబంధించిన గడవతీరిన రసాయన మందులను, గడవతీరిన ఐదు కంపెనీల ఎరువుల మందులను ఇస్కో కంపెనీకి చెందిన నానో యూరియాను నెల్లూరు నుంచి పట్టుకున్నట్లు వ్యవసాయ అధికారి గంగాజమున తెలియజేశారు. గడువు తీరిన ఐదు కంపెనీల ఎరువుల విలువ 39,269 రూపాయలు ఉంటుందని, 35 కంపెనీలకు సంబంధించిన రసాయన మందుల విలువ 1, 46,798 రూపాయలు ఉంటుందని, అనుమతి లేని 63 కంపెనీల బయోమందుల మొత్తం విలువ 7,28,124 రూపాయల విలువ ఉంటుందని తెలిపారు. డీలర్లు గడువు తీరిన మందులను అనుమతి లేని బయో మందులను నిలువ చేరాలని, రైతులకు అమ్మ రాదని ఈ సందర్భంగా ఎరువుల షాపు యజమానులకు సూచించారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ శాఖ అధికారులతో పాటు పోలీస్ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, శివ పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు పరిహారం అందిస్తాం: ఆర్డిఓ రాథోడ్ రమేష్

భీమదేవరపల్లి, జూలై 10(మేజర్ న్యూస్ సూర్య):గౌరవెల్లి ప్రాజెక్ట్ కుడి కెనాల్ నిర్మాణంలో భూమిని కోల్పోతున్న నిర్వాసితులకు ప్రభుత్వపరంగా నష్టపరిహారం అందజేస్తామని ఆర్డీఓ రాథోడ్ రమేష్ అన్నారు. గురువారం మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో భూ నిర్వాసితులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భీమదేవరపల్లి మండలంలో వంగర, ముల్కనూర్, ముస్తఫా పూర్, ముత్తారం, కొత్తకొండ, మల్లారం, గట్ల నర్సింగాపూర్ గ్రామాల్లో గౌరవెల్లి కుడి కాలువ డిస్ట్రిబ్యూటర్ నిర్మాణానికి 56 ఎకరాల భూ సేకరణ చేపట్టామన్నారు. భూ సేకరణలో రైతుల నుంచి అభ్యంతరాలు, అభిప్రాయాలు స్వీకరిస్తామని తెలిపారు. ఇందులో ఎమ్మార్వో రాజేష్, ఇరిగేషన్ డి ఈ చైతన్య, ఏ ఈ మహేందర్, రైతులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

